విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 234 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 25 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 234 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 25 WEDNESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

## తప్పు చేసింది ఎంతటి వారైనా ఉపేక్షించం: మంత్రి ఆనం



తిరుమల: శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీపై 'సిట్' నిజానిజాల నిగ్గు తేలుస్తుందని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తప్పు చేసింది ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చెప్పారు.విజిలెన్స్, సిట్ నివేదిక ఆధారంగా బాధ్యులను శిక్షిస్తామన్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు."తిరుమలలో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాన్నీ జరగనివ్వం. ప్రస్తుతం నాణ్యమైన నెయ్యితో లడ్డూ, అన్నప్రసాదాలను తితిదే తయారు చేస్తోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరగాలని స్వామివారిని ప్రార్థించా. అక్టోబర్ 4న రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తితిదే అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. వెంకటగిరి పోలేరమ్మ జాతర, కన్యకా పరమేశ్వరి పండుగలను రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చాం. తితిదేకు త్వరలోనే పాలక మండలి ఏర్పాటు చేస్తాం" అని ఆయన అన్నారు.

## 'ఆ ఎన్ఆర్ఐ కోటా మోసం'.. ఎంబీబీఎస్ ప్రవేశ నిబంధనపై సుప్రీం కీలక వ్యాఖ్యలు



చండీగఢ్: ఎంబీబీఎస్ కళాశాల్లో ప్రవేశాల నిమిత్తం ఇటీవల పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనను సుప్రీంకోర్టు తప్పుబట్టింది.ఆ కోటా మోసం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఎన్ఆర్ఐ అభ్యర్థి అనే పదం పరిధిని విస్తృతం చేస్తూ పంజాబ్ ప్రభుత్వం కొన్నిరోజుల క్రితం నోటిఫికేషన్ ఇచ్చింది. ఎన్ఆర్ఐ బంధువులు కూడా ఈ కోటా కింద ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందొచ్చని అందులో పేర్కొంది. దీనిని పంజాబ్-హరియాణా హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నిబంధన దుర్వినియోగానికి దారితీయొచ్చని వ్యాఖ్యానించింది. దీంతో భగవంత్ మన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడా ఈ రోజు అదే పరిస్థితి ఎదురైంది."ప్రవేశాల సమయంలో ఎన్ఆర్ఐ దగ్గరి బంధువును కూడా పరిగణనలోకి తీసుకుంటామని మీరు చెప్తున్నారు. అసలు అదేంటి..?ఇదంతా ఆదాయం పొందే వ్యూహం" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ జేబీ పార్దీవాలా కూడా హైకోర్టు తీర్పును సమర్థించారు. "ఈ ఎన్ఆర్ఐ కోటా బిజినెస్‌ను మనం ఆపివేయాలి. ఇది పూర్తిగా మోసం. మీరు చెప్తున్న అభ్యర్థితో పోల్చుకుంటే.. మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారికి అడ్మిషన్ దొరకదు. సదరు అభ్యర్థులందరూ భారతీయులే.. కానీ వారు కేవలం ఎన్ఆర్ఐకు బంధువులు" అంటూ సుప్రీం ధర్మాసనం ఈ నిబంధనను తప్పుపట్టింది. చట్టవిరుద్ధమైన వాటిని కోర్టు నిస్సంకోచంగా తోసిపుచ్చుతుందని పేర్కొంది. పంజాబ్‌లోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో 185 ఎన్ఆర్ఐ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## వారు 'డంకీ'లుగా ఎందుకు మారుతున్నారు?: రాహుల్ గాంధీ



చండీగఢ్: భారతీయ జనతా పార్టీ (భాజపా)పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. దేశంలోని యువతకు భాజపా ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించట్లేదని మండిపడ్డారు.అందువల్లే హరియాణాలోని ఎక్కువ శాతం యువత 'డంకీ'లుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని యువతకు భాజపా ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోవడం వల్ల వేరే దారిలేక వారు పని కోసం విదేశాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అక్కడ వారు సరైన తిండి, నివాసం లేకపోవడంతో పాటు, చిత్రహింసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అమెరికా పర్యటనకు వెళ్లిన సమయంలో తమ సమస్యలు చెప్పుకొని బాధ పడ్డారని తెలిపారు. హరియాణా నుంచి విదేశాలకు వెళ్లిన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేర్కొంటూ వారు మాట్లాడిన వీడియోను షేర్ చేశారు.వీడియోలో కొందరు యువత మాట్లాడుతూ తమ సొంత రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండటం వల్ల తాము ఉపాధి కోసం యూఎస్ వెళ్లవలసి వచ్చిందని..అక్కడ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. రాహుల్ వీడియోను షేర్ చేస్తూ 'హరియాణా ప్రజలు 'డంకీ'లుగా ఎందుకు మారుతున్నారు?' అంటూ ప్రశ్నించారు. భాజపా చేస్తున్న తప్పునకు యువత తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ శిక్ష అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. దీని వల్ల వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులను చూసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని అన్నారు.హరియాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే యువత తమ కుటుంబాలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడకుండా ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగావకాశాలు లేకపోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలి వెళ్లేవారిని 'డంకీ'లుగా పిలుస్తారు. అక్టోబరు 5న హరియాణా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార భాజపా నుంచి అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. రైతుల సమస్యలు, నిరుద్యోగాన్ని అస్త్రాలుగా చేసుకొని పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తోంది.

## ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్‌శాఖ సిద్ధమవుతోంది. రెండు.. మూడు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేసే అవకాశముంది.రాష్ట్రంలో మద్యం దుకాణాలను ప్రభుత్వమే నడిపేలా గత ప్రభుత్వం చట్టం చేసింది. ఆ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తెచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్డినెన్స్ ఆమోదం కోసం సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ వద్దకు పంపనుంది. రేపటిలోగా గవర్నర్ ఆమోదం తెలిపే అవకాశముంది.రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 34 షాపులు కల్లుగీత వృత్తి దారులకు కేటాయించనున్నారు. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీశాఖ కసరత్తు చేస్తోంది. కల్లుగీత వృత్తి కులాల జనాభా ఏయే జిల్లాల్లో ఏ మేరకు ఉన్నారనే అంశంపై ఆరా తీస్తున్నారు. కల్లుగీత వృత్తి కులాల జనాభా ప్రాతిపదికనే మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ రిజర్వు చేయనుంది.

## పట్టాలపై దుశ్చర్యలు.. రైల్వేశాఖ అప్రమత్తం: అశ్విని వైష్ణవ్



జైపూర్: రైళ్లు పట్టాలు తప్పేలా ఇటీవల కొన్ని కుట్రపూరిత ప్రయత్నాలు వెలుగు చూడటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పట్టాలపై ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలు పెట్టి రైలుకు ప్రమాదం తలపెట్టే ఘటనలు కలకలం రేపాయి.ఇటువంటి వాటిపై రైల్వేశాఖ అప్రమత్తంగా ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ తరహా ఘటనలను నిర్మూలించేందుకు అనేక రాష్ట్రాల యంత్రాంగం, పోలీసులతో చర్చలు జరుపుతున్నామన్నారు. రైలు ప్రమాదాలకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జైపూర్‌లో పలు మార్గాల్లో కవచ్ పనితీరును పరిశీలించేందుకు వచ్చిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్.. ఇటీవల వెలుగు చూస్తున్న దుశ్చర్యలపై మాట్లాడారు. "రాష్ట్ర ప్రభుత్వాలు, డీజీపీలు, హోంశాఖ కార్యదర్శులతో చర్చలు జరుపుతున్నాం. ఇందులో ఎన్ఐఏ కూడా భాగస్వామ్యమైంది. అటువంటి ప్రమాదాలకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇది మా దృఢనిశ్చయం" అని అన్నారు. ఇటువంటి ఘటనలపై రైల్వే శాఖ అప్రమత్తంగా ఉందని.. దీనిపై రైల్వే పోలీసులతోపాటు స్థానిక పోలీస్ స్టేషన్లతో అన్ని రైల్వే జోన్ల అధికారులు కలిసి పనిచేస్తున్నారని అన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్.. చీఫ్‌గా సర్వశ్రేష్ఠ త్రిపాఠి



అమరావతి: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని ప్రభుత్వం నియమించింది. సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతోపాటు మరికొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉండనున్నారు.

## ఏపీలో నామినేటెడ్ పోస్టులు భర్తీ.. ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ

అమరావతి: ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, సభ్యులను నియమించింది. ఈ నియమకాల్లో తెదేపాతో పాటు భాజపా, జనసేన నేతలకు ప్రాధాన్యం కల్పించారు.ఆర్టీసీ ఛైర్మన్‌గా తెదేపా మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను ప్రభుత్వం నియమించింది. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్, శాప్ ఛైర్మన్‌గా రవినాయుడును ఎంపిక చేసింది. మొత్తం 99 మందితో జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది.

**సామాన్య కార్యకర్తలకు సీఎం పెద్దపీట**

పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేశారు. యువతకు ప్రాధాన్యం కల్పించారు. 11 మంది క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి. ఓ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌కు ఛైర్మన్ పదవి వరించింది.



**కార్పొరేషన్- ఛైర్మన్‌ల వివరాలివే..**

వక్ఫ్‌బోర్డు- అబ్దుల్ అజీజ్ (తెదేపా)
శాప్- అనిమిని రవి నాయుడు (తెదేపా)
గృహనిర్మాణ సంస్థ- బత్తుల తాతయ్యబాబు (తెదేపా)
ఏపీ ట్రైకార్- బొరగం శ్రీనివాసులు (తెదేపా)
ఏపీ మారిటైం బోర్డు- దామచర్ల సత్య (తెదేపా)
సీడాప్- దీపక్‌రెడ్డి (తెదేపా)
20 సూత్రాల అమలు కమిటీ- లంకా దినకర్ (భాజపా)
మార్క్‌ఫెడ్- కర్రోతు బంగార్రాజు (తెదేపా)
సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్- మన్నె సుబ్బారెడ్డి (తెదేపా)
ఏపీఐఐసీ- మంతెన రామరాజు (తెదేపా)
పద్మశాలి కార్పొరేషన్- నందం అబద్ధయ్య (తెదేపా)
ఏపీటీడీసీ- నూకసాని బాలాజీ (తెదేపా)
ఏపీఎస్ ఆర్టీసీ- కొనకళ్ల నారాయణ, వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం (తెదేపా)
పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్పొరేషన్- పీలా గోవింద సత్యనారాయణ (తెదేపా)
లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్- పిల్లి మాణిక్యాల రావు (తెదేపా)
వినియోగదారుల రక్షణ కౌన్సిల్- పీతల సుజాత (తెదేపా)
ఎంఎస్ఎంఈ- తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన)
పౌరసరఫరాల కార్పొరేషన్- తోట మెహర్ సీతారామ సుధీర్ (జనసేన)
ఏపీటీపీసీ- వజ్జ బాబూరావు (తెదేపా)
ఏపీ టిడ్కో- వేములపాటి అజయ్‌కుమార్ (జనసేన)

## మోదీ ప్రపంచ నాయకుడిగా ఎదిగారు: సీఎం చంద్రబాబు



అమరావతి: అమెరికా పర్యటన ముగించుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత్‌కు తిరిగివస్తున్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఆయనకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.'విజయవంతంగా అమెరికా పర్యటన ముగించుకొని భారత్‌కు విచ్చేస్తోన్న ప్రధాని మోదీకి స్వాగతం. ఆయనలాంటి గొప్ప రాజనీతిజ్ఞుడి నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా. ప్రపంచంలో భారత్ స్థానాన్ని బలపరచడంతోపాటు ప్రపంచ నాయకుడిగా ఎదిగారు. దేశాలను, జాతులను ఐక్యం చేయడంలో ప్రధాని కృషి ప్రశంసనీయం. ఐక్యరాజ్య సమితిలో ప్రధాని ప్రసంగం.. రాబోయే రోజుల్లో ప్రపంచవేదికపై మనం పోషించబోయే పాత్రకు సాక్ష్యంగా నిలుస్తోంది"అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతులు నూతన ఆధునిక పద్ధతులు పాటించాలి
- ప్రతి రైతు ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించాలి
- రైతులకు సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ మంజూరు
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.



రాయల్ జర్నలిజం చిన్నమండెం, సెప్టెంబర్ 24-రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం చిన్నమండెం మండలం, మల్లూరు గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేస్తోందన్నారు. రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించి అభివృద్ధి చెందాలన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మరియు బుధవారాలు ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 8:30 నుంచి 10:00 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన, 10:00 నుంచి 12:00 గంటల వరకు గ్రామ సభ, అలాగే మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు గ్రామసభ నాలుగు నుంచి 5:30 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన చేయడం జరుగుతుందన్నారు. రైతులకు సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ అందజేసి ఆదుకోవడం జరుగుతుందని మరియు విత్తనాలు ఎరువులు సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 80% సబ్సిడీతో రైతులకు మంత్రి చేతుల మీదుగా ఉలవలు పంపిణీ చేశారు. రైతులకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రనాయక్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## సంక్షోభ లంకపై నెలవంక!

దాదాపు రెండున్నరేళ్లక్రితం విదేశీ రుణాల చెల్లింపులు అసాధ్యమై దివాలా తీసింది మొదలు వరస సంక్షోభాలను చవిచూస్తున్న శ్రీలంకలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. నూతన అధ్యక్షుడిగా సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించిన అనూర కుమార దిస్సనాయకే వర్తమాన సంక్షోభ పరంపర నుంచి దేశాన్ని గట్టెక్కిస్తారన్న ఆశలు జనంలో దండిగానే ఉన్నాయి. కనుకనే వారసులవైపే మొగ్గే అలవాటున్న ప్రజానీకం ఈసారి మార్క్సిస్టు అయిన దిస్సనాయకేను ఎంపిక చేసుకున్నారు. 2022లో నిత్యావసరాల కొరత, అధిక ధరలు, పన్నుల మోతతో పాటు దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతిపై ఆగ్రహోదగ్రులైన ప్రజలు అధ్యక్ష భవనంపై, పార్లమెంటుపై దాడిచేయటం, నాటి అధ్యక్షుడు గొటబయ రాజపక్స, ఆయన పరివారం దేశం విడిచి పరారుకావటం ప్రపంచాన్ని దిగ్భ్రమపరి చాయి. అధ్యక్ష, పార్లమెంటు ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మూడేళ్లలోపే రాజపక్సకు ఈ దుర్గతి పట్టింది. అందుకే దిస్సనాయకే అత్యంత జాగరూకతతో పాలన సాగించి దేశాన్ని ఒడ్డున పడేయాల్సి వుంటుంది. గతంలో ఎంపీగా, మంత్రిగా పనిచేసి ఉండొచ్చుగానీ సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్న దేశానికి సారథ్యం స్వీకరించటం సామాన్యం కాదు. రనిల్ విక్రమసింఘే ప్రభుత్వం పెను ఆర్థిక విపత్తు నుంచి గట్టెక్కడానికి ఐఎంఎఫ్‌ను ఆశ్రయించినప్పుడు 290 కోట్ల డాలర్ల రుణం మంజూరుచేస్తూ కఠినమైన షరతులు పెట్టింది. పర్యవసానంగా పొదుపు చర్యల పేరుతో జీతాలు, పెన్షన్లు కోత పడ్డాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. ప్రజలు అర్థాకలితో వెళ్లదీస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష జనతా విముక్తి పెరమున (జేవీపీ) నాయకుడిగా భావసారూప్య పార్టీలతో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ) పేరిట కూటమి ఏర్పరిచి ఘనవిజయం సాధించటం దిస్సనాయకే ఘనత. గత ఎన్నికల్లో కేవలం నాలుగు శాతం ఓట్లతో, పార్లమెంటులో మూడంటే మూడే స్థానాలు గెల్చుకున్న పార్టీ ఈ స్థాయిలో దూసుకురావటం అసాధారణం. కోతలను సరళం చేస్తామన్న ఎన్‌పీపీ హామీ వోటర్లను విశేషంగా ఆకట్టుకుంది. దానికి తోడు సంప్రదాయపక్షాలు, అవి ఇచ్చే అబద్ధపు హామీలతో జనం విసిగిపోయారు. అందుకే కావొచ్చు... ఈ విజయం ఏ ఒక్కరిదో కాదని దిస్సనాయకే అన్నారు. 2022 నాటి 'అరగల్య' (పోరాటం) ఉద్యమంలో జనం సమీకృతులు కావటం వెనక వారిలో గూడుకట్టుకున్న అసంతృప్తితో పాటు జేవీపీ తెర వెనక కృషి కూడా ఉంది. జనాగ్రహాన్ని నిర్మాణాత్మకంగా మలచటంలో, అరాచకం ప్రబలకుండా చూడటంలో ఆ పార్టీ విజయం సాధించింది. అందుకే ఇటీవల బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న పరిణామాల వంటివి అక్కడ జరగలేదు. బంగ్లాలో ఇస్లామిక్ తీవ్రవాదుల ఆధిపత్యం పెరగటం, బురఖా ధరించని మహిళలను బహిరంగ ప్రదేశాల్లో కొట్టి హింసించటం పరిపాటైంది. అంతేగాదు... దేశావిర్భావానికి మూల కారణమైన భాష, ప్రాంతం వంటి అస్తిత్వ అంశాలు సైతం బుట్టదాఖలా అవుతున్నాయి. ఆ పరిస్థితి లంకలో తలెత్తకపోవటం, సంక్షోభంలో సైతం రనిల్ ప్రభుత్వం నజావుగా సాగటంలో జేవీపీ పాత్ర కాదనలేనిది. అయితే జేవీపీ చరిత్రలో నెత్తుటి అధ్యాయాలు తక్కువేం కాదు. దాదాపు అరవైయ్యేళ్ల క్రితం ఆవిర్భవించి 70, 80 దశకాల్లో దేశంలో హింసాకాండను ప్రేరేపించిన జేవీపీని తుడిచిపెట్టడానికి ప్రభుత్వాలు చేయని ప్రయత్నమంటూ లేదు. మార్క్సిజాన్ని అనుసరిస్తున్నామని మావో, హొచి మిన్, చేగువేరా తమకు ఆదర్శమంటూనే సింహళ జాతీయవాదాన్ని రెచ్చగొట్టి వేలాదిమంది లంక తమిళులను ఊచకోత కోయటం, వారికి అనుకూలంగా మాట్లాడే వందలాదిమందిని హత మార్చటం జేవీపీ చరిత్రలో మాయని మచ్చ. తమ వైఖరిని వ్యతిరేకించే పాత్రికేయులను సైతం ఆ పార్టీ కాల్చి చంపింది. ప్రేమదాస హయాంలో ఉత్తర తూర్పు ప్రాంతంలో తమిళ టైగర్లనూ, ఉత్తరాన జేవీపీ మిలిటెంట్లనూ ఆయన ప్రభుత్వం అణిచేసింది. పొలిట్ బ్యూరోలో ఒక సభ్యుడు మినహా జేవీపీ నాయకత్వం మొత్తాన్ని అంతం చేసింది. అయితే కనుమరుగైందనుకున్న జేవీపీ క్రమేపీ మళ్లీ బలం పుంజుకున్నా ఎప్పటిలాగే దాన్ని అంతర్గత సంక్షోభాలు చుట్టుముట్టాయి. చివరకు పార్లమెంటరీ పంథాకు మెజారిటీ వర్గం మొగ్గుచూపి భారత-శ్రీలంక సైనిక ఒప్పందాన్ని వ్యతిరేకించిన చంద్రికా కుమారతుంగకు మద్దతునిచ్చింది. ఆమె ప్రభుత్వంలో భాగస్వామి అయింది. చుట్టూతా ఒక్కో దేశమే చైనా ప్రభావంలో పడి భారత వ్యతిరేక రాగం అందుకుంటున్న వర్త మానంలో దిస్సనాయకే గెలుపు మన ప్రభుత్వానికి ఒక రకంగా సమస్యాత్మకమే. మైనారిటీలుగా ఉన్న లంక తమిళులకు స్వయంపాలన ఇచ్చే 13వ రాజ్యాంగ సవరణను అమలు చేయాలని మన దేశం చాన్నాళ్లుగా కోరుతోంది. కానీ రాజపక్స దాన్ని బేఖాతరు చేశారు. దిస్సనాయకే వైఖరి సైతం అదే. అదానీల 450 మెగావాట్ల పవన విద్యుత్ కాంట్రాక్టును రద్దు చేస్తామని ఎన్నికల సభల్లో ఆయన చెప్పాడు. దానికితోడు భావజాలం రీత్యా చైనాకు సన్నిహితుడు. ఆ దేశం ఇచ్చిన అప్పులే దేశాన్ని సంక్షోభంలోకి నెట్టాయని దిస్సనాయకేకు తెలియంది కాదు. 2022 సంక్షోభం అనంతరం మన దేశం లంకకు 400 కోట్ల డాలర్ల అత్యవసర రుణం మంజూరు చేయటంతోపాటు ఐఎంఎఫ్ రుణం రావటంలో కీలకపాత్ర పోషించింది. పదునైన దౌత్యం పరమ శత్రువులను సైతం గెల్చుకోగలదు. మొదట్లో తీవ్ర స్థాయి భారత వ్యతిరేక వైఖరి తీసుకున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమద్ మిియిజూ ఇందుకు ఉదాహరణ. అందువల్ల అసాధ్యం కానిదేదీ లేదు. ఇంతవరకూ దిస్సనాయకే ఎత్తుగడలు గమనిస్తే ఆయన సవ్యంగా అడుగులు వేస్తారని అంచనా వేయొచ్చు.

# నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం: వేగేశన



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 24 : ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వేగేశన నరెంద్రవర్మ రాజు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని నరసాయపాలెం గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు తిరిగి 100 రోజుల ప్రభుత్వం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామస్తులు ప్రభుత్వం 100 రోజుల పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ 100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం అన్నారు, నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం కాబట్టే ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని తెలిపారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల కోసం దాదాపు 10 రోజుల పాటు దగ్గరుండి వారికి సేవలు అందించిన గొప్ప వ్యక్తి నార చంద్ర బాబు నాయుడు గారు అని అన్నారు. వృద్ధులకు, అవ్వా- తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే ఎన్నికల సమయం లో మాటిచ్చిన విధంగా మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. ఎంతో మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్ ను పునః నిర్మాణం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిదేనని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను" రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు, అంతే కాకుండా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంది వెనక్కి వెళ్లిన కంపెనీలన్నీ తిరిగి వస్తాయన్నారు. ఎన్.డి.ఏ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నాం అని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరినీ కలిసి ప్రతి ఒక్కరి ఇబ్బందిని తొలగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టి దినేష్, మాజి ఎం.పి.పి మానం విజేత, కృషి బాబు, చెన్నుపాటి కిషోర్, ఎం.డి.ఓ. బాబురావు, ఈ.ఓ.పి.ఆర్.డి శరత్, మోహన్ రావు, నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల దగ్గర తల్లి దండ్రుల ప్రవర్తనా లోపం వల్లే బాల్యవివాహాలకు దారితీస్తుంది



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 24 : పిల్లలను పెంచే విషయం లో తల్లి దండ్రులు ఎంతో అపర మత్త0గా ఉండాలని డివిఆర్సి సిటీ కోఆర్డినేటర్ శ్రీలత అన్నారు. మంగలవార0 స్థానిక లో డివిఆర్సి సిటీ కోఆర్డినేటర్ ఎన్ శ్రీలత ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మహిళలకు మహిళా రక్షణ చట్టాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీలత మాట్లాడుతూ పిల్లలకు గ్రహింపు శక్తి ఎక్కువగా ఉంటుందని కనుక చిన్నప్పటి నుండి కూడా తల్లిదండ్రులు వారి దగ్గర ఎలా ప్రవర్తించాలి అనే విషయాన్ని వివరించడం జరిగినది. అలా గుర్తించని క్రమంలో పిల్లలు పెరిగే క్రమంలో వారితోపాటు వారి ఆలోచన విధానం మారి బాల్యవివాహాలకు దారితీస్తుందని తద్వారా వారి చదువు, భవిష్యత్తు మరియు ఆరోగ్యం పాడవుతుందని తద్వారా వయసు పెరిగే కొద్దీ చెడు వ్యసనాలు అలవరచుకుని అనారోగ్య పాలవుతారని వివరించారు. డి.సి.పి ఓ పురుషోత్తం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీస్ లో బాల్య వివాహాలను చేయకూడదని, పరిపక్వతలేని వివాహం వలన ఆరోగ్యము మరియు భవిష్యత్తు కూడా దుర్భరమవుతాయని తెలియజేశారు. సచివాలయం మహిళా పోలీస్ రవళి మాట్లాడుతూ పిల్లలను స్కూలుకి పంపించి విద్యావంతులను చేసి వెనకబాటుతనం లేకుండా అభివృద్ధి పథంలో ఉండాలని స్కూల్ కి తప్పనిసరిగా పంపించాలని ఎస్సీ ఎస్టీ వారికి ఉన్న పథకాల గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో జీ కృష్ణ డి సి డి యు ప్రొటెక్షన్ ఆఫీసర్, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఈ పురుషోత్తం రావు, మరియు పి రవళి మహిళా పోలీస్ మరియు రాజ్యలక్ష్మి ప్రమీల శాంతమ్మ లక్ష్మీ శివమ్మ వెంకాయమ్మ తదితరులుపాల్గొన్నారు.

# పోటీ తత్వంతోనే ప్రతిభకు గుర్తింపు



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 24:విద్యార్థులు చిన్ననాటి నుండి ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారిలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని అన్నమయ్య జిల్లాఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "నీటి సమస్యలు- పరిష్కారాలు" అనే అంశం మీద అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిపై ఉన్న సహజ వనరులలో నీరు అతి ముఖ్యమైనదని నీటి బొట్టు ప్రాణాధారమేనని నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారునీటి ప్రాముఖ్యత పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందింప చేస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ రెడ్డి శేఖర్ సేవలను అభినందించారు. ఈ పోటీలలో జూనియర్ విభాగం నుండి ఉమర్, ఫాజిల్, ప్రభాస్ అను విద్యార్థులు, సీనియర్ విభాగం నుండి మౌనిక, ఆఫ్రా, పావని అను విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరికి ఏకలవ్య ఫౌండేషన్ వారిచ్చిన ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కూలర్స్ హరినాథ రాజు, తెలుగుదేశం నాయకులు మూడే జయరాం అఖండ నాయక్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, రిసోర్స్ టీచర్స్ రెడ్డన్న, రెడ్డయ్య రాజు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దకురపల్లి పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

రామసముద్రం. సెప్టెంబర్ 24రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పశు సంరక్షక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పశువులకు,మేకలకు,గొర్రెలకు సకాలంలో టీకాలు వేసుకోవాలని టీకాలు వేసుకోవడం వలన చాలా రకాల జబ్బుల నుండి కాపాడుకో వచ్చునని తెలిపారు. అధిక పాలు దిగుబడికి పాటించాల్సిన మెలు కవులు మరియు సరైన దాన, పచ్చి గడ్డి గాలి, వెళుతురు కలిగిన షెడ్డు ఉన్న ప్రదేశం లో ఉంచాలన్నారు. చాప్ కట్టర్లు కావాల్సిన వారు సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు. రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మండల వ్యవసాయ అదికారి మోహన్ కుమార్ మాట్లాడుతూ రైతులకు 80/సబ్సిడీతో బీడు భూములలో సాగు చేసుకోవడానికి ఉలవలు పంపిణీ చేయడం జరుగుతుందని మన మండలానికి 391క్వింటాళ్లు కేటాయించారని తెలిపారు. ఇ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు,మాజీ సర్పంచ్ వెంకటరమణ రెడ్డి,అధికారులతో మాట్లాడుతూ మండలంలో రైతులు పాడి ఆవులు పై జీవనం సాగిస్తున్నారని



ఫీడు అధిక ధరలు వలన రైతులు నష్టపోతున్నారని మినీ ఫీడు యూనిట్లు మండలంలో పెట్టాలని మీ పై అధికారులకు ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్లాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, మాజీ సర్పంచ్ వెంకట రమణరెడ్డి, చంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్,టిడిపి పంచాయతీ అధ్యక్షులు వేణుగోపాల్, స్కూల్ చైర్మన్ కృష్ణప్ప,హరినాయుడు, బి కృష్ణరెడ్డి, అధికారులు డి డి ఎ ఏచ్ సత్యనారాయణ, ఏడి రోహిణి, డాక్టర్ లారెన్స్, ఎ ఒ మోహన్ కుమార్, పంచాయతీ సెక్రటరీ బానుమూర్తి,వి ఆర్ ఓ రెహ్మాన్,అగ్రికల్చర్ సురేష్, భూషణ్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

సిద్దవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 24: రాష్ట్రంలో దుష్ట పాలన పోయి, ప్రజా పాలన కొనసాగుతుందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం" పేర్కొన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా రాజంపేట రూరల్, ఊటుకూరు గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహించిన మంచి ప్రభుత్వం,ప్రజా దర్బార్ లో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం "అని నిరూపించుకుంటున్నారు. "అవ్వ తాతల పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000, "లక్షలాది మంది పేదల ఆకలి తీర్చి "అన్న క్యాంటీన్లు" యువత భవిష్యత్తుకు "మెగా డీఎస్సీ", ప్రజల ఆస్తుల భద్రతకు "ల్యాండ్ యాక్ట్ రద్దు," వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక



సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు కొనసాగుతున్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పనిచేస్తున్నాయని తెలిపారు. నాడు పేదల రక్తంతో పరిపాలన చేసిన వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించి, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో రాజంపేట రూరల్ లో ఉన్నటువంటి టీడీపీ, జనసేన, బిజెపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. లి

# రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి

చెన్నూరు ,సెప్టెంబర్, 24, రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి కె. శ్రీదేవి అన్నారు. మంగళవారం చెన్నూరు మండలం లోని రాచినాయపల్లి. రామనపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులుతో కలసి ఆయా గ్రామాలలో పంటల సాగు అలాగే తెగుళ్ళ వాటి నివారణ పై రైతులతో చర్చించడం జరిగినది. అదేవిధంగా ఆమె రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేయడం అలాగే ఉద్యాన శాఖ, పశువైద్య శాఖ, డ్రిప్పు స్ప్రింక్లర్ల పథకాలు పై అవగాహన కల్పించడం తో పాటు, తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికరాదాయం దిశగా ప్రోత్సహించడం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగినది. అంతేకాకుండా వ్యవసాయ శాఖ అధికారిని ప్రొద్దుతిరుగుడు విత్తనాలు ఎన్.డి. ఎస్ హెచ్ 1012 (చిన్న సముదాయాలు) ఉచితంగా అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా జీవ నియంత్రణ, శిలీంద్ర కారకా లైన ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటివి పిచికారి చేసుకొని తెగుళ్ల నివారణకు ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగినది. అలాగే వరిలో ఆకు ముడత పురుగును గుర్తించి వేప



నూనెను పిచకాలి చేసి గుడ్డు దశలోనే పురుగు నివారణ చేయాలని ఆమె రైతులకు సూచించారు. ఉద్యాన శాఖ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ, బొప్పాయి సాగు చేసుకున్న రైతులకు రాయితీ ఇవ్వడం జరుగుతుందని, డ్రిపు వేసుకొని మల్చింగ్ వేసుకున్నట్లయితే వారికి రాయితీ వర్తిస్తుందని ఆమెతెలియజేశారు. పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ యరపు రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీలో మినీ గోకులాలు 90శాతంరాయితీ తో అందుబాటులో ఉన్నాయని పశువులకు గాలికుంట టీకాలు వేయించుకోవాలని, రైతులకు తెలియజేయడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, బోర్లు ఉన్నరైతులు డ్రిప్పు స్ప్రింగ్ కలర్లు రాయితీ మీద పెట్టుకోవచ్చని రైతులకు తెలియజేశారు. డ్రిప్పు 5 ఎకరాలు లోపు ఉన్న రైతులకు 90శాతంరాయితీ సబ్సిడీ 5 కన్నా ఎక్కువ ఎకరాలు ఉన్న రైతులకు 70 శాతం సబ్సిడీ, స్ప్రింక్లర్లు 50శాతం రాయితీ మీద ఇవ్వడం జరుగుతుంది. కావలసిన రైతులు ఆర్ఎస్కే పరిధిలో గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఏపీ సీఎన్ ఎఫ్ ప్రకృతి వ్యవసాయం ఎల్2 కే.వెంకటయ్య మాట్లాడుతూ, జీవామృతం తయారీ విధానం దాని ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఏఏ యు. సునీల్ ,పూజిత, రమణమ్మ, రైతులు పాల్గొన్నారు.



# రాయచోటి నియోజకవర్గం రాబోయే ఐదు సంవత్సరాలలో ఆదర్శంగా అభివృద్ధి

రాయల్ జర్నలిజం గాలివీడు, సెప్టెంబర్ 24-రాయచోటి నియోజకవర్గాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం జరుగుతుందనిరాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం గాలివీడు మండలం, గోపనపల్లె గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకోవడం జరిగిందన్నారు. దీంతో నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గతంలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి వారిని సొంత పనులకు ఉపయోగించుకుని ఇప్పుడు గాలికి వదిలేయడం జరిగిందన్నారు. చాలామంది నిరుద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా డీఎస్సీ కోసం ఎదురు చూడడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చి మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు. మొదటి విడతలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిం చడం జరిగిందని రెండో విడతలో ప్రారంభించి పేదల ఆకలి బాధల నుంచి విముక్తి చేయడం జరిగిందన్నారు. ఈ మధ్య కూర్చునే భారతి వర్షాల వల్ల విజయవాడలో వరదల సంబంధించి ఆ ప్రాంతమంతా అతలాకుతలమైందని దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 12 రోజులపాటు బస్సులో ప్రయాణించి వరద బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగింది అన్నారు. కేవలం కొద్ది రోజుల లోనే రాష్ట్ర యంత్రాంగాన్ని వరద బాధితులను ఆదుకునేందుకు నియమించి బాధితులకు త్వరితగతిన సహాయ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం వచ్చే దీపావళికి అర్హులైన ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో పెన్షన్లు కొందరికి మాత్రమే ఇచ్చే వాళ్ళని నేడు కుల మత ప్రాంత భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన వంద శాతం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని నియోజకవర్గంలో అర్హులైన వికలాంగులు వితంతువులు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు.పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు.డ్వాక్రా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డ్వాక్రా




సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గాలివీడు మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉందని ఈ ప్రాంతంలో త్వరలో రోడ్లు డ్రైనేజీ మంచినీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.అర్హులందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇల్లు మంజూరుకు సంబంధించి ఎన్నో అవకతవకలు జరిగాయని వాటన్నింటినీ సరిదిద్దడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు జరిగాయని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు తమకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డాయ పల్లె లో డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలి



చెన్నూరు, సెప్టెంబర్ 24, చెన్నూరు మండలం బుడ్డాయ పల్లె గ్రామంలోని గ్రామ దేవత గాలమ్మ గుడి నుంచి గోపవరం వెళ్లే దారిలో 15 అడుగుల మేర డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసి రోడ్డుపై వర్షం నీరు నిలవకుండా చూడాలని స్థానిక బుడ్డాయ పల్లె ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని ఈ డ్రైనేజీ కాలువ నిర్మించాలని వారు తెలియజేస్తున్నారు. ఈ రహదారిలో గత ప్రభుత్వంలో సిమెంట్ రోడ్డు నిర్మించారు. కానీ ఈ రోడ్డు ఎత్తు పెంచకపోవడం రోడ్డు ప్రక్కన డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడం వర్షాలు వస్తే నీరు అంతా సిమెంట్ రోడ్డుపైనే నిలుస్తుంది . రోడ్డు సక్రమంగా నిర్మించకపోవడం రోడ్డు దెబ్బతినిపోయింది.వర్షపు నీరు నిలిచి రోడ్డుపై ఉన్న మట్టితో కలిసి పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. డ్రైనేజీ కాలువ లేకపోవడంతో వర్షం నీటితో రోడ్డు అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు.ఈ రహదారి గుండా మండలంలోని ఉప్పరపల్లి ,గోపవరం ,పుష్పగిరి, శివాల పల్లి, గ్రామాలకు ప్రయాణం చేస్తుంటారు. రోడ్డు అస్తవ్యస్తంగా మారి ప్రజలకు అసౌకర్యంగా మారింది .గ్రామంలో ఏర్పాటైన ప్రధాన డ్రైనేజీ కాలువకు ఈ 15 అడుగుల డ్రైనేజీ కాలువను అనుసంధానం చేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు తెలియజేస్తున్నారు. మండల అధికారులు ప్రజాప్రతినిధులు తగు విధంగా స్పందించి డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మొక్క మనిషికి జీవనాధారం



రాయల్ జర్నలిజం గాలివీడు, సెప్టెంబర్ 24:-మొక్క మనిషికి జీవనాధారం లాంటిదని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం గాలివీడు మండలంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజాదర్బార్ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గోపనపల్లె సచివాలయం నందు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలన్నారు.మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. మొక్కల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మనమందరం భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని మొక్కల పెంపకం విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## పొలం పిలుస్తోంది' కార్యక్రమం ప్రారంభం



అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 24:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాల సంస్థలు ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా లాభసాటి వ్యవసాయానికి పునాది వేస్తోందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. మండల కేంద్రంలో ని మేజర్ గ్రామ పంచాయితీ నందు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. దీని ద్వారా వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ప్రతి మంగళా,బుధవారాల యందు గ్రామాలను సందర్శించి గ్రామ రైతులతో మాట్లాడి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల మీద అవగాహన కలిగిస్తూ అలాగే రైతులకు ఏవైనా సమస్యలు ఉన్న తెలుసుకొని త్వరగా పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు.వివిధ అధికారులు వారి వారి శాఖల యందు ఉన్న సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ పంట నమోదు రేపటితో పూర్తయిపోతుందని ఈ పంట నమోదు పూర్తయిన రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి వేణుగోపాల్, పశుసంవర్ధ శాఖకు సంబంధించి జోష్నా, మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, జయ కుమార్, డీలర్ బంగారుపాలెం తిప్పేస్వామి, మద్దనకుంట రఘు యాదవ్, గ్రామ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మనపిల్లలుగా భావించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 24:పాఠశాలల విద్యార్థుల సమస్యలను సొంత పిల్లల సమస్యల లాగా భావించి పరిష్కరించాలని, కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ఎలాంటి రాజీపడరాదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్ నందు అన్నమయ్య జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి తో కలిసి కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా రామాపురం మండల కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలపై వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 22 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, 2023-24 సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలో 86% విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇదే సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 64% ఉత్తీర్ణులయ్యారని, రెండవ సంవత్సరం 72% ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న భోజనం, పాఠశాలల్లోని మరుగుదొడ్లు, ఏర్పాటు చేసిన సీసీటీవీలు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



మాట్లాడుతూ .... మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు మినహా బయట వారు ఎవ్వరిని పాఠశాలలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. బయటి వారిని ఎవరినైనా అనుమతిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మరుగుదొడ్ల పరిశుభ్రత, రక్షిత మంచినీరు, మంచి భోజన వసతి, పిల్లలు నిద్ర పోవడానికి తగిన వసతులు, వంటి కనీస మౌలిక సదుపాయాలపై ఎలాంటి రాజీ పడరాదని, ఏదైనా సమస్యలు ఉంటే పాఠశాలలకు ఇచ్చిన బడ్జెట్లో వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రాయల్ జర్నలిజం కుప్పం సెప్టెంబర్ 24: కుప్పం మున్సిపాలిటీ నందు 14 .. 15వ వార్డుల నందు ఇది మంచి ప్రభుత్వం. కార్యక్రమం ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్బాషా హాజరై ఆయనమాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గతంలో ఎవరు చేయని విధంగా కేవలం 100 రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేవలం వంద రోజుల కాలంలోనే ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం వేసిన చెత్త పై పన్ను గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తొలగించారన్నారు దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చిన మాట ప్రకారం గా దీపావళిన మొదటి సిలిండర్ ఇచ్చుటకు చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని తెలిపారు డ్వాక్రా సంఘాలకు ఐదు లక్షల నుండి 10 లక్షలు వరకు పెంచిన ఘనత కూడా చంద్రబాబు నాయుడు గారిదే అన్నారు రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం కుప్పం పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు అన్సర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర మాజీ ఎంపీపీ వెంకటేష్ మహిళా నాయకురాలు తిరుమగళ్ అప్పు కౌన్సిలర్ వేలు జయమ్మ అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్..ఇక నుంచి ప్రతీ నెలా జాబ్ మేళా

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది.ఇకనుంచి రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా ప్రతీ నెలా జాబ్ మేళానిర్వహణకు క్యాలండర్ రూపొందించాలని మంత్రి లోకేష్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉండవల్లి నివాసంలో విద్యా శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల నుంచి చదువు పూర్తి చేసుకొని బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉద్యోగం సిద్ధంగా ఉండాలని, ఇందుకు తగ్గట్లుగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి కరిక్యులమ్లో మార్పులు చేయాలని ఉన్నతాధికారులకు సూచించారు.అలాగే విద్యార్థులకు ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్కు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ ఇవ్వాలని, బయట మళ్లీ శిక్షణ తీసుకునే పరిస్థితులు ఉండకూడదని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉన్నత విద్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ ఛార్జి చైర్మన్ కె.రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే షాజాహాన్ బాషా పర్యటన



రామసముద్రం.సెప్టెంబర్ 24 రాయల్ జర్నలిజం: మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా రామసముద్రం మండలంలో పర్యటించనున్నట్లు ఎంపిడిఓ బానుప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నడింపల్లి గ్రామం లోని పాఠశాల ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమము క్రింద ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావలసినదిగా కోరడమైనది. మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,పార్టీ అభిమానులు తరలి రావాలని కోరారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



రామసముద్రం. సెప్టెంబర్ 24 రాయల్ జర్నలిజం: మండలంలోని కుదురుచీమన వల్లి పంచాయతీ మిట్టయంబాడి గ్రామానికి చెందిన చింతల మాధవరెడ్డి కుమారుడు సి. మధుసూదన్ రెడ్డి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. గత శనివారం పుంగనూరు వెళ్ళొస్తానని వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల స్నేహితులను విచారించగా ఎక్కడ ఆచూకీ దొరకలేదని తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు.

## సబ్సిడీ పై ఉలవలు పంపిణీ వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్



రామసముద్రం.సెప్టెంబర్ 24 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండలంలో రైతులకు సబ్సిడీపై ఉలవలు పంపిణీ చేయునట్లు ఏ ఓ మోహన్ కుమార్ తెలిపారు. మండలానికి 390 క్వింటాళ్ల ఉలవలు వచ్చినట్లు ఆయన తెలిపారు. 80 శాతం సబ్సిడీ తో ఉలవలు పంపిణీ చేయడం జరుగును.విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదార పాసు పుస్తకాల, ఆధార్ కార్డుల నకలు తో రైతుసేవా కేంద్రంలో సంప్రదించవలెను 10 కేజీల ధర 870/ సబ్సిడీ -616/రైతు 174/-చెల్లించాలి. ముందుగా సచివాలయం వెల్లి రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బు చెల్లించిన రైతులకు మాత్రమే ఉలవలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## కాకుమాను ఎంపీడీవో గా యుగ కీర్తి బాధ్యతలు



రాయల్ జర్నలిజం (కాకుమాను) ఎన్నికల అనంతరం జరిగిన ప్రభుత్వ అధికారుల బదిలీల్లో భాగంగా కాకుమాను ఎంపీడీవో గా యుగ కీర్తి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా తాళ్లపాలెం మండలం నుండి బదిలీపై రాగా, కాకుమాను ఎంపీడీవో గారు బి రామకృష్ణ పల్నాడు జిల్లా పెదకూరపాడు బదిలీ అయ్యారు. కాకుమాను ఎంపీడీవో గా యువ కీర్తి బాధ్యతలు చేపట్టి మాట్లాడారు. కాకుమాను మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు మండల కార్యాలయ సిబ్బంది మన ఘనస్వాగతం పలికి, పుష్ప గుచ్చాలతో ఆహ్వానించారు.

# 100 రోజుల పరిపాలన... ముందంజలో బాపట్ల పురపాలక సంఘం

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 24 : నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లో బాపట్ల లో ఎన్నో అభివృద్ధి పనులు నిర్వహి0చామని బాపట్ల పురపాలక సంఘం కమీషనర్ నిర్మల్ కుమార్ అన్నారు. మంగళవారం స్తానిక పురపాలక సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్ల లో జరిగిన అభివృద్ధి గురించి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రతి ఇంటింటికి తిరిగి జరిగిన అభివృద్ధి గురించి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి నెలలోనే అవా-తాతలకు వృద్ధాప్య పెన్షన్ 7000, వికలాంగుల పెన్షన్ 6000 అందించామన్నారు. అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చి రోజుకి 400 మందికి భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అపరి శుభ్రతతో సతమతమవుతున్న పట్టణ ప్రజల అవసరార్ధం శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మున్సిపల్ మినిస్టర్ ని కలిసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొరకు 68 లక్షలు రూపాయిల నిధులు బాపట్ల మున్సిపాలిటీకి మంజూరు చేశారని తెలిపారు. ఇటీవల సంబవించిన వరద ముంపుకు గురైన విజయవాడ, రేపల్లె ప్రాంతాలకు బాపట్ల మున్సిపాలిటీ తరుపున ఆహార పొట్లలు తాగు నీరు అందజేసి స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో పాల్గొనడం జరిగిందన్నారు. మంచినీటి ఎస్ఎస్ ట్యాంక్ 9



అడుగులు పూడిక తీయడం జరిగిందని, బాపట్ల కు మరొక మంచినీటి ఎస్ ఎస్ ట్యాంక్ కొరకు కలెక్టర్, ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి ప్రపోజల్ పంపడం జరిగిందని తెలియజేశారు. దోమల నివారణ కొరకు 10 ఫాగింగ్ మిషన్స్ కొనడం జరిగింది బాపట్ల మున్సిపల్ పరిధిలో ఉన్న 20 సచివాలయాలకు ప్రతి రెండు సచివాలయాలకు కలిపి ఒక ఫాగింగ్ మిషన్ కేటాయించడం జరిగిందన్నారు. బాపట్ల మార్కెట్ యార్డు ఎదురు ఉన్న ప్రభుత్వ స్థలంలో సుందర మైన పార్కును ఏర్పాటు చేయతం తో పాటు బాపట్లలో ఉన్న పార్కులను అన్నిటిని అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న 50 వేల మెట్రిక్ టన్నులు ఉన్న చెత్తను క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్ టి పి సి మూడు ప్లాంట్ లు బాపట్లకు కేటాయించడం జరిగిందన్నారు. బాపట్ల ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు కొరకు ఇన్స్పెక్షన్ చేసి కలెక్టర్ కు లెటర్ పంపడం జరిగిందని తెలిపారు. బాపట్లలో గుంటూరు ఫ్లైఓవర్ మరియు జమ్ములపాలెం ఫ్లైఓవర్ కు ఆర్ట్ పెయింటింగ్స్ కొరకు ప్రక్రియలో ఉందన్నారు. ఇండివిడ్యువల్ హౌస్ హోల్డ్ టాయిలెట్స్, పబ్లిక్ టాయిలెట్స్,ఆస్పిరేషనల్ టాయిలెట్స్ కొరకు కలెక్టర్ కు నివేదిక ఇచ్చామన్నారు. మార్కెట్ పక్కన ఉన్న రైతు బజార్ గురించి సమావేశం జరిపామని, త్వరలోనే రైతు బజార్ ను కుడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పట్టణం లోని ప్రధాన వీధులలో తిరుగుతున్న ఆవులను శ్రీశైలం గోశాలకు తరలించే కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు. బాపట్ల విజయలక్ష్మి పురం ఏజీ కాలేజీ రోడ్డు ఏరియా లో ఉన్న కోతులను పట్టే ఏర్పాటు జరుగుతుందని, శుక్రవారం నుండి కోతులను పట్టుకొని కోటప్పకొండ అడవిలో కానీ శ్రీశైలం అడవికి కానీ తరలించడం జరుగుతుందన్నారు. కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందువల్లకుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్ వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పందుల యజమానులకు కూడా నోటీసులు ఇవ్వడం జరిగిందని, వాటిని బయటకు వదలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జీవాలనుకుడా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కోయరాదన్నారు. బాపట్ల నుండి రోజుకి 36 టన్నులు చెత్త వస్తుంది తడి చెత్త పొడి చెత్త హానికరి చెత్త మూడు విధాలుగా వేరు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# నిరుపేద రిక్షా కార్మికులను గుర్తించండి

### రిక్షా కార్మికుల జీవనం, బతుకు భద్రత కోసం ఎలక్ట్రికల్ బ్యాటరీ రిక్షాలను సబ్సిడీ మీద అందించండి : మేకల ప్రసాద్ డిమాండ్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 24 : నిరుపేద రిక్షా కార్మికులను గుర్తించి, రిక్షా కార్మికుల జీవనం, బతుకు భద్రత కోసం ఎలక్ట్రికల్ బ్యాటరీ రిక్షాలను సబ్సిడీ మీద అందించాలని, అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణం లోని రిక్షా కార్మికులు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో బాపట్ల మున్సిపాలిటీ కమిషనర్, బాపట్ల తహసిల్దార్, బాపట్ల లేబర్ ఆఫీసర్, డిప్యూటీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లను కలిసి ఎలక్ట్రికల్ బ్యాటరీ గూడు రిక్షాలను అందించమని మెమోరాండ0లు అందించారు. ఈ సందర్భంగా మేకల ప్రసాద్ మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో బల్ల రిక్షా కార్మికులు వందల సంఖ్యలో ఉన్నారని, వీరందరికీ ఈ బల్ల రిక్షాలే జీవనాధారం అని, అలాంటి జీవనాధారమైన రిక్షా కార్మికులకు బాడుగలు లభించక, ఆహార ఆర్థిక సమస్యలను చవిచూస్తున్నారు అన్నారు. బాపట్లలో చీలు రోడ్డు, గడియార స్తంభం, పాత బస్టాండ్, పోలేరమ్మ గుడి సెంటర్లను ఆధారం చేసుకుని బ్రతికే రిక్షా కార్మికులను గుర్తించి, సాంఘిక సంక్షేమ అధికారులు, లేబర్ ఆఫీస్ వారు, తహశీల్దార్ ఆఫీస్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఈ కార్మికుల జీవనస్థితిగతులను పరిశీలన చేసి, ప్రభుత్వానికి నివేదిక అందించాలని, 300 మంది రిక్షా కార్మికులకు ఎలక్ట్రికల్ బ్యాటరీ గూడు రిక్షాలను అందించే చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో ప్రవేశించిన నూతన ఆర్థిక విధానాల వలన ఇప్పటివరకు కార్మికులు ఉపాధి





పొందుతున్న వృత్తులు ధ్వంసం అయిపోయాయనారు. పాత తరహా బల్ల రిక్షాలకు కూడా బాడుగలు లభించడం లేదు. ప్రజలు నూతన తరహా వాహనాలను మాత్రమే వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితిలో ఉపాధి కోల్పోతున్న కార్మికులను గుర్తించి ప్రస్తుత పరిస్థితులకు తగిన విధంగా శ్రమజీవులకు ఉపాధి పొందే వాహనాలను (ఎలక్ట్రికల్ గూడు రిక్షాలను) 90 శాతం సబ్సిడీ మీద అందించే చర్యలు బాపట్ల శాసనసభ్యులు మరియు బాపట్ల ఎంపీ ప్రత్యేక దృష్టితో కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి యు చక్కరిక్షాల విభాగానికి చెందిన తోకల.వెంకన్న బాబు, తోకల.కువమార్, .హుస్సేన్, నక్క.వెస్లీ,దేవరకొండ.శ్రీను, టి.ఏసుబాబు, కే.శ్రీను,జాన్ బాబు, బి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుంచి ఒక్కొక్కడి లెక్కలు తేలుస్తా: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

అమరావతి : ఇక నుంచి ఒక్కొక్కడి లెక్కలు తేలుస్తానని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీసత్య సాయి జిల్లా ధర్మవరం సబ్ జైలు వద్ద వైసీపీ రిమాండ్ ఖైదీలను పరామర్శించేందుకు వెళ్లిన ఆయనను కూటమి నేతలు, కార్యకర్తలు అడ్డుకున్నారు. కేతిరెడ్డి కారుపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసేందుకు



యత్నించారు. ఈ క్రమంలో కేతిరెడ్డి కారును ఆపకుండా అక్కడి వెళ్లిపోయారు. అనంతరం ఈ ఘటనపై స్పందించిన కేతిరెడ్డి... తనకు టైమ్ వస్తుందని, అప్పుడు తనేంటో చూపిస్తానని కేతిరెడ్డి హెచ్చరించారు."ప్రతి లెక్కాసారాన్ని సరి చేస్తా. కొత్త వాళ్లు వస్తుంటారు. పోతుంటారు. గొడవలు వద్దని తమ నాయకులు, కార్యకర్తలను కట్టడి చేశా. ప్రభుత్వ హామీలను సంవత్సరం తర్వాత ప్రశ్నిద్దామని అనుకున్నా. కానీ గొడవలను ప్రోత్సహిస్తున్నారు ధర్మవరంలో ప్రజా సమస్యలు పరిష్కరించే ఆనవాయితీ పోయింది. పీఏల చుట్టూ ప్రజలు తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. నన్ను అడ్డుకున్న వారిపై చట్టపరంగా పోరాడతాం." అని కేతిరెడ్డి పేర్కొన్నారు.

# నేను చావడానికైనా సిద్ధం.. ప్రకాష్‌రాజ్‌పై ఆగ్రహం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినీ నటుడు ప్రకాష్ రాజ్‌పై మండిపడ్డారు. తిరుమల లడ్డూ విషయంలో ఎందుకు మతతత్వ కలహాలు జరిగేలా పెద్ద వివాదం సృష్టిస్తున్నారు అంటూ ప్రకాష్ రాజ్ పవన్ కళ్యాణ్‌కు ట్వీట్ చేసారు.

**దీనిపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేసారు.**

"" నేను నా మతం గురించి మాట్లాడుతున్నా ప్రకాష్ రాజ్ గారూ. మీ గురించి నేనెక్కడ మాట్లాడాను. అసలు ఈ విషయంలో మీరెందుకు తలదూరుస్తున్నారు. ఇదే ఏ మసీదులో చర్చిలో జరిగితే చూస్తూ ఊరుకుంటారా? ప్రతి ఒక్కడికి హిందూ ధర్మం అంటే ఎగతాళి అయిపోయింది. నాకు మీరంటే గౌరవం ఉంది ప్రకాష్ రాజ్ గారూ. దయచేసి ఆ గౌరవాన్ని చెడగొట్టుకోకండి. ప్రతి ఒక్కడికి హిందూ ధర్మం అంటే జోక్ అయిపోయింది. కానీ మాకు అలా కాదు. మా మనోభావాలు దెబ్బతిన్నాయి. మేం పోరాడతాం. హిందూ ధర్మం గురించి మాట్లాడితే నడిరోడ్డు మీదకు లాగుతాం.పొన్నవోలు సుధాకర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. పంది కొవ్వు నెయ్యి కంటే ఖరీదైనదని.. అంతటి ఖరీదైనదాన్ని నెయ్యిలో ఎలా కలుపుతారు అంటూ పంది కొవ్వు గొప్పతనం గురించి చెప్తున్నారు. ఇక భూమన కరుణాకర్ రెడ్డి తిరుమలకు వెళ్లి మేం తప్పు చేసి ఉంటే నాశనం అయిపోతాం.. నోటి నుంచి రక్తం కారి చచ్చిపోతాం అంటున్నారు. మొదటికి ఆల్రెడీ మొదలైంది. ఇక రెండోది దేవుడికి వదిలేస్తున్నా. ఇక వైవీ సుబ్బారెడ్డి విచారణకు రమ్మంటే రికార్డులు ఇవ్వాలని మాట్లాడుతున్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మాకు రికార్డులు ఇచ్చారా? విచారణకు సిద్ధం కండి.ఇక ధర్మారెడ్డి గాయబ్ అయిపోయారు. కొడుకు చనిపోతే వారం రోజుల్లోనే ఆలయంలో అడుగుపెట్టేసారు. ఇదేనా హిందూ సంప్రదాయం. ప్రభుత్వ అధికారి అయినంత మాత్రాన ఆచారాలు, సంప్రదాయాలు మారిపోతాయా? జగన్‌కి కూడా చెప్తున్నా.. నేనే గనక సనాతన ధర్మంపై పోరాటం చేయాలనుకుంటే నేను చావడానికి సిద్ధం. కానీ నేను అక్కడిదాకా తీసుకెళ్లాలనుకోవడం లేదు. మీ వల్లైతే హిందువులు ముందుకొచ్చి మాకు మద్దతు తెలపండి. లేదంటే ఇంట్లో కూర్చోండి. అంతేకానీ దరిద్రంగా కామెంట్స్ చేయద్దు. ఇవే కామెంట్స్ ఇస్లాం మీద చేస్తే వాళ్లు నడిరోడ్డుపై కొడతారని మీకు భయం. కానీ హిందువులు శాంతంగా ఉంటారు ఏమ అనరు అన్న పొగరుతో ఎవడు పడితే వాడు ఇష్టారాజ్యంగా మాట్లాడేస్తున్నారు. "" అంటూ మండిపడ్డారు.

# సి జి ఎఫ్ తో ఆలయాల అభివృద్ధి



రాయల్ జర్నలిజం,గాలి వీడు, సెప్టెంబర్24:పురాతన శితిలావస్థకు చేరిన దేవాలయాలను సి జి ఎఫ్ నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథం పేర్కొన్నారు.మండలంలోని పూలుకుంట చౌడేశ్వరి ఆలయం,కోదండ రామాలయం,చెన్నారాయుడు స్వామి ఆలయం బోరెడ్డి గారి పల్లెలోని రామాలయం అరవీడు ఆంజనేయస్వామి దేవాలయాలను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలకోసం దరఖాస్తులు వస్తున్నాయని 50 సంవత్సరాలకు పైబడి నిర్ణయింపబడిన ఎలాంటి ఆదాయ వనరులు లేని దేవాలయాలు కు మాత్రమే ధూప దీప నైవేద్య పథకం మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం చౌడేశ్వరి ఆలయంలో అర్చకుల వివాదం పై గ్రామస్తులను విచారించారు. ఆయన వెంట ఈ ఓ వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారథి రెడ్డి టీడీపీ నాయకులు నాగేశ్వర రావు సాయి ప్రసాద్ రెడ్డి శివ శంకర్ వీరాంజినేయులు బాలాజీ అర్చకులు సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి మహర్దశ..చంద్రబాబు కీలక ప్రకటన

అమరావతి : కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపబోతున్నామని చంద్రబాబు అన్నారు.త్వరలో జరగబోయే మంత్రివర్గ భేటీలో ఇదుకు సంబంధించిన తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని చంద్రబాబు చెప్పారు. ఇక, అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుపై కూడా చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. న్యాయశాఖపై సమీక్ష నిర్వహించిన సందర్భంగా చంద్రబాబు పలు కీలక వ్యాఖ్యలు చేశారు.జూనియర్ న్యాయవాదులకు ఏపీ సీఎం చంద్రబాబు తీపి కబురు చెప్పారు. ఇకపై, జూనియర్ లాయర్లకు ప్రతి నెలా 10 వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ మొదలుబెట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. దాంతోపాటు జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని చంద్రబాబు చెప్పారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా 100 ఎకరాల్లో లా కాలేజ్ ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించారు.మరోవైపు, మైనార్టీ సంక్షేమ శాఖపై కూడా చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తి చేయాలని ఆదేశించారు. నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు చంద్రబాబు నిర్ణయించారు. ఇక, మసీదులలో ఇమామ్ లకు 10 వేల రూపాయలు, మౌజన్ లకు 5 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి చేకూరేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

# పర్వీన్ తాజ్ సేవలను గుర్తించిన టిడిపి అధిష్టానం

### సివిల్ సప్లై కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్ గా పర్వీన్ తాజ్

బి.కొత్తకోట కురబలకోట రాయల్ జర్నలిజం:-అన్నమయ్య జిల్లా తంబల్లపల్లి నియోజకవర్గం బి కొత్తకోట నగర పంచాయతీపరిధిలోని సీనియర్ టిడిపి నాయకురాలు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ గతంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త నుండి వార్డు మెంబర్ గా ఎదిగి తదనంతరం ప్రజల ఆదర అభిమానాలతో టిడిపికి క్లిష్ట పరిస్థితుల్లో కూడా తన మార్కునుచూపించి జెడ్పిటిసిగా ప్రజలచే ఎన్నుకోబడి మండల ప్రజలకు సేవలు అందించి టిడిపి పార్టీకి కరుడుగట్టిన మహిళ ప్రజా ప్రతినిధిగా నాయకురాలుగా కార్యకర్తగా ఎన్నో సేవలను అందించిన ఎస్ఎం పర్వీన్ తాజ్ ను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు నేడు



ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్ గా ఎన్నుకున్నందుకు ఎస్ఎం పర్వీన్ తాజ్ .నారా చంద్రబాబు నాయుడు లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భముగా బి కొత్తకోట టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఆమె కుఅభినందనలు తెలిపారు.

# ఎన్డీఏ ప్రభుత్వం వందరోజుల పాలన సూపర్



కురబలకోట రాయల్ జర్నలిజం:- ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకోవడం పై టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు .. వందల పాలన సూపర్ గా ఉందంటూ కితాబు ఇచ్చారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగ్గా ప్రజలకు పాలన అందిస్తామని తంబాలపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి అన్నారు. కురబలకోట మండలంలోని మట్లివారి పల్లి గ్రామం నందు తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనలతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజులలో చేసిన కార్యక్రమాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించడం జరిగింది. రానున్న కాలంలో మిగిలిన అన్ని పథకాలను అమలు చేస్తారని తంబలపల్లి తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముని రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సిద్ధారెడ్డి, వి శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, డీవీ శ్రీనివాసరెడ్డి,అశోక్ కుమార్, బాబు, గుణశేఖర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఉప్పు అనిల్ కుమార్, ప్రసాద్, దయ్యాల శ్రీనివాసులు, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, మట్లివారి పల్లి గ్రామ పంచాయితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా టపాసులను అమ్మడం చట్టరీత్యా నేరం

### లైసెన్స్ లేకుండా టపాసులను అమ్మితే కఠిన చర్యలు....

### టపాసుల వల్ల అగ్ని ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని భద్రతా చర్యలను పాటించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 24:లైసెన్సు లేకుండా టపాసులను అమ్మడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, టపాసులు అగ్ని ప్రమాదాలకు కారకం కాబట్టి భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పటాకులను అమ్మే వ్యాపారస్తులను ఉద్దేశించి తెలిపారు.మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, అన్నమయ్య జిల్లాలో టపాసులు అమ్మేందుకు లైసెన్సు పొంది ఉన్న వ్యాపారస్తులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ . లైసెన్సు ఉన్నవారు మాత్రమే టపాసులను అమ్మాలని, లైసెన్సు లేకపోతే లైసెన్స్ తీసుకొని అమ్మాలని, లైసెన్స్ లేకుండా అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సులో తెలిపిన విధంగా వారికి ఎంత సామర్థ్యం వరకు లైసెన్స్ ఇవ్వబడిందో అంత సామర్థ్యం వరకు మాత్రమే టపాసులను ఉంచుకొని అమ్ముకోవాలని అంతకుమించి అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్ని ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని లైసెన్సులో తెలిపిన నిబంధనల మేరకు అగ్నిమాపక పరికరాలు మరియు నిబంధనల మేరకు టపాసుల సామర్థ్యాన్ని బట్టి నీటి నిలువ



ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేకంగా కనీసం ఇద్దరు మనుషులను ఏర్పాటు చేయాలన్నారు. సూపర్ మార్కెట్ లో వస్తువులను అమ్మే విధంగా కొనుగోలుదారులు షాపులోకి తిరిగే విధంగా ఏర్పాట్లు ఉండరాదని, కొనుగోలుదారుడు బయటనే ఉండాలన్నారు. టపాసుల రేట్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉండాలన్నారు. టపాసుల షాపులను ఏర్పాటు చేసేందుకు కేటాయించబడే స్థలంలో విద్యుత్ వైర్లను నాణ్యమైన వాటిని వాడాలని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ సమావేశంలో మదనపల్లి రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్, నైదియ దేవి, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, డిఎఫ్ఓ అనిల్ కుమార్, పోలీస్ అధికారులు, అన్నమయ్య జిల్లాలో టపాసులను అమ్మేందుకు లైసెన్స్ తీసుకున్న వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కి పొంగులేటి సవాల్.. బావా బామ్మర్దుల మధ్య విభేదాలు అందరికి తెలుసు

హైదరాబాద్ : బీఆర్ఎస్ లో ఉన్న బావా బామ్మర్దుల మధ్య ఉన్న అనుబంధం ఏంటో వారి మధ్య ఉన్న విభేదాలు ఇంటిలో వారు ఎప్పుడూ ఎక్కడా వెన్నుపోట్లు పడుకుంటారో ప్రజలందరికీ తెలుసు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నువ్వు నీ పింక్ కలర్ పేపర్లు నీ పింక్ కలర్ యూట్యూబ్ ర్లు నామీద దుష్ప్రచారం చేస్తున్నారు .నేను సవాల్ చేస్తున్నాను నేను ఎఫ్ తో ఎల్ లో ఇల్లు కట్టుకున్నానని చేస్తున్న ఆరోపణలు నిరూపించు.. బావా బామ్మర్దులు ఇద్దరు టేపు పట్టుకొని వచ్చి నిరూపించండి సవాల్ చేస్తున్నా అంటూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు%ౌ% సృజన్ రెడ్డి అనే కాంట్రాక్టర్ నామీద పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్రెడ్డి సొంత అల్లుడని ఆయనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదిగా చిత్రీకరించడం కోసం బిఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సృజన్ రెడ్డికి గత ప్రభుత్వంలో మీరు కాంటాక్ట్ పనులు ఇచ్చింది నిజం కాదా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మీరు చేసిన విమర్శలకి చాలెంజ్ చేస్తే ఆ చాలెంజ్ లకి సవాల్ కి కేటీఆర్ సిద్ధం కాలేక పోయారు.రాబోయే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన కొద్ది పాటి ఓట్లు కూడా మీకు రావు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దించడానికి శ్రీనివాసరెడ్డి పొందిన పన్నాగామంట.. నీ బుర్ర ఎక్కడ ఉండాల్సిందో.. ఎక్కడుందో ప్రజలు గమనిస్తున్నారు అంటూ కేటీఆర్ ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు.. బావా బామ్మర్దుల మధ్య ఉన్న గ్యాప్ ఏందో ప్రజలందరికీ తెలుస్తూనే ఉంది.. మి మధ్య ఉన్న ఐక్యత ఏమిటో మీ పార్టీ నాయకులకు తెలుసు.. ఎవరు ఎప్పుడు ఎలా వెన్నుపోటు పొడిచుకుంటారో ప్రజలందరికీ తెలుసు.. చూస్తూనే వున్నారు. మా ముఖ్యమంత్రిని మా మంత్రులని మీరు విమర్శించే ముందు మీ పార్టీని చక్కబెట్టుకోండి అని కేటీఆర్ కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు..

# మోదీకి మరో ఛాన్స్ కష్టమే.. మరోసారి గెలుపుపై బాంబు పేల్చిన నితిన్ గడ్కరీ



ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటనలో ఉన్న వేళ.. కేంద్ర మంత్రి, నాగపూర్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత నితిన్ గడ్కరీ మరో బాంబు పేల్చాడు.ఇటీవలను ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. తనకు ప్రధాని ఆఫర్ వచ్చిందని తెలిపారు. ఓ నేత తనకు ఆఫర్ ఇచ్చారని, కానీ, తాను పార్టీకి కట్టుబడి ఉంటానని సున్నితంగా తిరస్కరించానని చెప్పారు. అయితే ఆఫర్ ఇచ్చిన నేత పేరు చెప్పడానికి ఇష్టపడలేదు. గడ్కరీ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తాజాగా ఇప్పుడు మోదీ 4.0 పై బాంబు పేల్చారు. అమెరికాలో ఉన్న మోదీ 2029లో కూడా అధికారం బీజేపీదే అని చెబుతున్నారు. హెూం మంత్రి అమిత్‌షా కూడా అంతే కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు. కానీ, మరో కేం6ద మంత్రి నితిన్ గడ్కరీ మాత్రం 2029లో బీజేపీ గెలుపు కష్టమే అంటున్నారు. సాధారణంగా దేశంలో ఏ పార్టీ అయినా రెండోసారి అధికారం చేపట్టడమే కష్టం. కానీ, ప్రధాని మోదీ చరిష్మాతో దేశంలో వరుసగా మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చింది. మోదీ కూడా వరుసగా మూడోసారి ప్రధాని అయి.. నెహ్రూ పేరిట ఉన్న రికార్డును సమం చేశారు. ఇక ఇప్పుడు మోదీ 4.0పై చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు.

**సీనియర్ నేతగా గుర్తింపు..**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి పార్టీలో మంచి గుర్తింపు ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. వరుసగా మోదీ ప్రభుత్వంలో మూడుసార్లు కేంద్ర మంత్రి పదవి దక్కింది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న గడ్కరీ స్వేచ్ఛగా మాట్లాడుతుంటారు. అవి కొన్నిసార్లు సంచలనం అవుతాయి. తాజాగా అదే జరిగింది. 'మళ్లీ గెలుస్తామో లేదో? తమ ప్రభుత్వం వరుసగా నాలుగోసారి అధికారంలోకి వస్తుందో లేదో చెప్పలేం' అని అన్నారు. మహారాష్ట్రలో మరో కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాక్యలు చేశారు. అథవాలే మళ్లీ మంత్రి అవుతారో లేదో గ్యారంటీ లేదు అన్నారు. అంతలోనే నాలుక తడుముకుని.. తాను జోక్ చేస్తున్నా అని వ్యాఖ్యానించారు.

**సోషల్ మీడియాలో వైరల్..**

గడ్కరీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే.. అదే కార్యక్రమంలో మంత్రి రాందాస్ అథవాలే మాట్లాడుతూ.. వచ్చేసారి కూడా తాను మంత్రి అవుతానని తెలిపారు. నవంబర్‌లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ తరుణంలో గడ్కరీ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇక్కడ బీజేపీ, శివసేన, అథవాలే పార్టీ మహాయుతి కూటమిగా అధికారంలో ఉన్నాయి. మళ్లీ గెలవాలని ప్రయత్నిస్తున్నాయి.


# రోజుకు రూ. 45 లక్షల జీతం తీసుకుంటున్న తెలుగు తేజం!

అమరావతి :ఐబీఎం సీఈవో అరవింద్ కృష్ణ. ప్రపంచంలో అత్యధిక వేతనం పొందుతున్న కొద్దిమంది ఎగ్జిక్యూటివ్‌లలో ఆయన కూడా ఉన్నారు. ఆయన వార్షిక ప్యాకేజీ దాదాపు రూ.165 కోట్లు.ఈ విధంగా రోజుకు దాదాపు రూ.45 లక్షలు సంపాదిస్తున్నారు. 2023లో ఆయన జీతం రూ.30 కోట్లు భారీగా పెరిగింది. కృష్ణ 1990 నుంచి ఐబీఎమ్ తో అనుబంధం కలిగి ఉన్నారు. ఆయన కంపెనీలో 34 ఏళ్లుగా పనిచేస్తున్నారు. 2020లో సీఈవో అయినప్పటి నుంచి.. ఆయన కంపెనీని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. అరవింద్ కృష్ణ కథ సినిమా కథ కంటే తక్కువేం కాదు. 1990లోఐబీఎంలో చేరిన తర్వాత కంపెనీలో వివిధ హెూదాల్లో పనిచేశారు. సీఈవో కాకముందు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆయన నాయకత్వంలో.. ఐబీఎమ్ రెడ్ హట్‌ని %వి%34 బిలియన్లకు కొనుగోలు చేసింది. ఇది ఒక ముఖ్యమైన విజయం. ఇదొక్కటే కాదు.. కృష్ణ పేరు మీద 15 పేటెంట్లు కూడా ఉన్నాయి. ఇది ఆయన సాంకేతిక చతురతకు నిదర్శనం.

**ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ..**


అరవింద్ కృష్ణ ఆంధ్ర ప్రదేశ్ నివాసి. ఆయన తండ్రి ఇండియన్ ఆర్మీలో అధికారి. తల్లి సైనిక వితంతువుల సంక్షేమం కోసం కృషి చేశారు. తెలుగు మాట్లాడే కుటుంబంలో పెరిగిన కృష్ణ తన పాఠశాల విద్యను తమిళనాడు, డెహ్రాడూన్‌లలో పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రతిష్టాత్మకమైన ఐఐటీ కాన్పూర్‌లో అడ్మిషన్ తీసుకున్నారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ చేసేందుకు అమెరికా వెళ్లారు. ఇక్కడే ఆయనకి ఐబిఎమ్‌లో ఉద్యోగం వచ్చింది. అది ఆయన జీవితాన్ని మార్చింది. కృష్ణ నాయకత్వంలో ఐబిఎమ్ ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలలో ఒకటిగా మారింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 1,450,000 కోట్ల కంటే ఎక్కువ. కంపెనీని ముందుకు తీసుకెళ్లడంలో కృష్ణ ఎంత ముఖ్యమైన పాత్ర పోషించాడో జీతం పెరుగుదల తెలియజేస్తుంది. ఐబిఎమ్ ప్రపంచంలోని పురాతన, అతిపెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి.

# 65 ఏళ్ల వృద్ధురాలికి 33 ఏళ్ల మహిళా లెక్చరర్ కాలేయం దానం.. చివరికిలా..!



అమరావతి : అవయవ దానం చేయడం మంచిదే. అది ఎప్పుడు చేయాలి.. కోమాలో ఉన్నప్పుడో.. లేదంటే చనిపోయాక చేయడం మంచిదే. అంతేకాని చిన్న వయసులో.. పసి బిడ్డలు కలిగిన వారు చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు.ఇదంతా ఎందుకంటారా? ఒక వృద్ధురాలికి అవయవ దానం చేసి యువతి తనువు చాలించింది. ఈ విషాద ఘటన కర్ణాటకలో చోటుచేసుకుంది. ఈ ఘటన పలువురి హృదయాలను కలిచివేస్తోంది. సోషల్ మీడియా వేదికగా దుమ్మెత్తిపోస్తున్నారు.అర్చన కామత్ అనే 33 ఏళ్ల మహిళా లెక్చరర్.. కర్ణాటకలోని మంగళూరులో తన అత్తగారి సోదరికి 60 శాతం కాలేయం దానం చేసింది. ఆ వృద్ధురాలిని అర్చన కామత్ చాలా ప్రియమైనదిగా భావించింది. ఆమెను ఎంతగానో ప్రేమించి.. ఆమె ఆరోగ్యానికి తోడ్పడాలని భావించింది. అంతే ఆ వృద్ధురాలికి అర్చన కామత్.. బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో లివర్ దానం చేసింది. అయితే మూడు రోజుల తర్వాత సర్జరీ విఫలమైంది. ఇన్‌ఫెక్షన్ కారణంగా ఆరోగ్యం క్షీణించి అర్చన కామత్ (33) ప్రాణాలు వదిలింది. దీంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అర్చన కామత్‌కు నాలుగేళ్ల బాలుడు ఉన్నాడు.అయితే ఈ ఘటనపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. చంటి బిడ్డ ఉన్న తల్లిని కాలేయం ఇవ్వడానికి కుటుంబ సభ్యులు ఎలా ఒప్పుకున్నారని నిలదీస్తున్నారు. భర్త అంటే మరొక పెళ్లి చేసుకుంటాడు. బిడ్డకు తల్లిని ఎవరు తీసుకొస్తారని మరొకరు ప్రశ్నిస్తున్నారు. మానసిక నిపుణులు కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇలాంటి చర్య ఆమోద యోగ్యం కాదని అభిప్రాయపడుతున్నారు.

# మీరంతా వస్తేనే పరపతి.. వైకాపా కార్యకర్తలతో బాలినేని



ఒంగోలు : కష్టకాలంలో కార్యకర్తలంతా తన వెంట నడిస్తేనే జనసేనలో తనకు పరపతి దక్కుతుందని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైకాపా కార్యకర్తలను కోరారు.వైకాపాను వీడి జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించిన బాలినేని.. ఒంగోలులోని తన నివాసంలో నగర, కొత్తపట్నం మండల కార్యకర్తలతో సోమవారం సమావేశమయ్యారు. అధిష్ఠానం తనను పట్టించుకోకపోవడంతో పాటు వ్యతిరేక వర్గాన్ని పెంచి పోషించడంతోనే గత్యంతరం లేక వైకాపాను వీడాల్సి వచ్చిందని తెలిపారు. తాను మొదటి నుంచి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి విధేయుడిగా ఉన్నా.. జనం కోసం మంత్రి పదవి త్యాగం చేసినా గుర్తింపు ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో ఆయన పలుమార్లు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశానికి నగరంలోని వైకాపాకు చెందిన పలువురు కార్యకర్తలు డుమ్మా కొట్టారు. హాజరైన వారి నుంచీ మిశ్రమ స్పందన లభించినట్లు తెలిసింది. కొత్తపట్నం మండల నాయకులతో నిర్వహించిన సమావేశంలోనూ ఇదే పరిస్థితి. వైకాపాను వీడి జనసేనలో చేరుతున్నట్లు తమకు మాట మాత్రం అయినా చెప్పని బాలినేని.. ఇప్పుడు తన కోసం వెంట రావాలని కోరడం ఏమిటని నాయకుల మధ్య అంతర్గత చర్చ నడిచినట్లు సమాచారం.బల ప్రదర్శనలు వద్దు..!: బాలినేని జనసేనలో చేరనున్న నేపథ్యంలో జిల్లా నుంచి భారీగా జన సమీకరణ చేయాలని గతంలో నిర్ణయించారు. డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత, పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించి తమ బలం నిరూపించుకోవాలని భావించారు. దీనికి జనసేన అంగీకరించలేదు. ఈ నెల 26న ఒంగోలు నుంచి మాజీ మంత్రితో పాటు రవిప్రియ గ్రూప్ సంస్థల అధినేత కంది రవిశంకర్, ముఖ్య నేతలు మంగళగిరిలో పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరతారని జనసేన ప్రకటించింది. ఇప్పుడు ఈ నిర్ణయంలోనూ మార్పులు చేసినట్లు తెలిసింది. పార్టీలో చేరిక సందర్భంగా ఎటువంటి ర్యాలీలు, బల ప్రదర్శనలు చేయవద్దని జనసేన అధిష్ఠానం స్పష్టం చేసినట్లు సమాచారం. బాలినేని, రవిశంకర్ మాత్రమే సదరు కార్యక్రమానికి రావాలని.. నాయకులు, కార్యకర్తలు రావద్దని సూచించినట్లు వినికిడి. దీంతో వీరిద్దరూ వేర్వేరుగా పవన్ కల్యాణ్‌ను కలిసి ఈ నెల 26న పార్టీలో చేరనున్నారు.

# స్వచ్ఛందంగా తప్పుకోండి, లేదంటే కఠిన చర్యలు



అమరావతి : ఏపీలో దివ్యాంగుల పెన్షన్ల వ్యవహారంపై మరోసారి సీరియస్ గా చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల పెన్షన్ల కోసం దొంగ సర్టిఫికెట్లు తీసుకున్నారని, వాటిద్వారా లబ్ధిపొందారనే ఆరోపణలున్నాయి.వారిలో వైసీపీ నేతలు కూడా ఉన్నారని, అధికారుల ఎంక్వయిరీలో తప్పులున్నట్టు తేలినా రాజకీయ ఒత్తిడితో పెన్షన్లు తీసుకున్నారని అంటున్నారు. ఈ ఆరోపణలను మరోసారి సీఎం చంద్రబాబు సమీక్షలో చర్చకు వచ్చాయి. దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్లు తీసుకున్న వారంతా స్వచ్ఛందంగా వాటిని వదులుకోవాలని లేకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు సీఎం.

**పెన్షన్ల పెంపు..:** గతంలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లకు, దివ్యాంగుల పెన్షన్లకు మధ్య వ్యత్యాసం ఉండేది. దివ్యాంగుల పట్ల గత ప్రభుత్వాలు ఉదారంగా పెన్షన్లు పెంచి ఇచ్చేవి. 2019 తర్వాత ఈ పెన్షన్ల చెల్లింపులన్నీ ఒకటే అయ్యాయి. వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, దివ్యాంగులు.. అందరికీ ఒకటే పెన్షన్ ఇచ్చేవారు. వైసీపీ అధికారంలోనుంచి దిగిపోయే నాటికి వీరందరికీ నెలకు రూ.3వేలు పెన్షన్ అందుతోంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలోనే పెన్షన్ల విషయంలో క్లారిటీ ఇచ్చింది. తాము అధికారంలోకి వస్తే వృద్ధులకు నెలకు రూ.4వేలు, దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పెన్షన్ పెంచి ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పాత బకాయిలతో కలిపి ఇచ్చారు. దీంతో ఇప్పుడు వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ.4వేలకు చేరగా, దివ్యాంగులకు నెలనెలా రూ.6వేలు పెన్షన్ లభిస్తోంది.ప్రస్తుతం ఏపీలో దివ్యాంగ పెన్షన్లు అందుకుంటున్నవారు 8లక్షలమంది ఉన్నారు. విభిన్న ప్రతిభావంతుల విషయంలో ప్రభుత్వం మానవీయ కోణంతో ఆలోచిస్తోందని అన్నారు సీఎం చంద్రబాబు. దివ్యాంగులను ప్రత్యేకంగా చూడాల్సిన అవసరముందని, అందుకే అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే పెన్షన్ రూ. 3వేల నుంచి ఒకేసారి రూ.6 వేలకు పెంచామని చెప్పారు. దీర్ఘకాలిక ఆనారోగ్యంతో బాధపడుతున్నవారికి, మంచానికి పరిమితమైన వారికి.. రూ.15వేలు నెలవారీ పెన్షన్ ఇస్తున్నామన్నారు. దేశంలో ఈ స్థాయిలో సామాజిక పెన్షన్ ఇంకెక్కడా ఇవ్వడం లేదన్నారాయన.అధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అర్హులైన దివ్యాంగులందరికీ పెన్షన్ అందజేయాలన్నారు. అదే సమయంలో తప్పుడు సర్టిఫికెట్లతో కొంతమంది దివ్యాంగుల కోటాలో పెన్షన్ పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని కూడా చెప్పారు. ఈ అంశం తన దృష్టికి కూడా వచ్చిందని చెప్పారు సీఎం చంద్రబాబు. అర్హులకు, బాధితులకు పెన్షన్ ఇవ్వాలనేది తమ విధానం అని, అయితే పథకాలను దుర్వినియోగం చేస్తూ పెన్షన్లు పొందడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. వైద్యుల నుంచి తప్పుడు సర్టిఫికెట్లు తీసుకుని దివ్యాంగుల కోటాలో పెన్షన్లు తీసుకోవడాన్ని అరికట్టాలని చెప్పారు. తప్పుడు పద్ధతిలో పెన్షన్లు తీసుకుంటున్నవారు స్వచ్ఛందంగా వాటిని వదులుకోవాలని సూచించారు. లేకపోతే పెన్షన్ల అంశంపై ప్రత్యేకంగా గ్రామ సభలు పెట్టి అనర్హులను తొలగిస్తామని హెచ్చరించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# భర్తలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన అసదుద్దీన్ ఓవైసీ.. ఎందుకో తెలిస్తే




హైదరాబాద్ : హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో గృహహింస ఘటనలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. తమ భర్తలు వేధిస్తున్నారంటూ పలువురు మహిళలు పోలీస్‌స్టేషన్ గడప తొక్కుతున్నారు.మరికొందరు అయితే ఏకంగా అసదుద్దీన్ ఓవైసీతో తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. తాజాగా ఓ మహిళ అసదుద్దీన్ ఓవైసీకి ఫోన్ చేసి రక్షణ కోరింది. తన భర్త బిర్యానీ హెూటల్‌ను ఓవైసీ చేతుల మీదుగానే ప్రారంభించారు కాబట్టి.. భర్తకు నచ్చజెప్పాల్సిన బాధ్యత కూడా మీదే అంటూ ఓవైసీని కోరింది. పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయింది.ఎలాగైనా భర్తను సన్మార్గంలో పెట్టాలంటూ ఓవైసీని వేడుకుంది. దీంతో స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ బహిరంగ సభలో బిర్యానీ హెూటల్ యజమానిని ఉద్దేశించి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అలాగే చాలామంది పాతబస్తీకి చెందిన మహిళలు ఎంఐఎం నేతలను కలిసి తమ బాధలు చెప్పుకుంటున్నారు. భర్తలు నిరంతరం వేధిస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని కన్నీటి పర్యంతం అవుతున్నారు. మరోవైపు కొందరు భర్తలు కూడా ఎంఐఎం నేతలకు భార్యలు వేధిస్తున్నారంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. ఆదివారం రాత్రి తన చెల్లెలిని బావ వేధిస్తున్నాడంటూ ఆగ్రహానికి గురైన బామవరిది.. బావను కిరాతకంగా నరికి చంపాడు. ఈ ఘటన గోల్కొండ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఇలాంటి ఎన్నో ఘటనలు పాతబస్తీ ఏరియాలో జరుగుతుండటంపై ఎంఐఎం నేతలు బాధిత మహిళలతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారు.

# మా మద్దతు లెబనాన్‌కే.. చైనా ప్రకటన..!



అమరావతి : గాజా యుద్ధంలో కొంత తటస్థంగా ఉన్న బీజింగ్.. లెబనాన్ విషయంలో మాత్రం స్పష్టమైన వైఖరి తీసుకొంది. యుద్ధంతో అట్టుడుకుతున్న బీరుట్‌కు చైనా నుంచి మద్దతు లభించింది.ఆ దేశ సార్వభౌమాధికారం, భద్రతను కాపాడుకొనేందుకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించింది. సోమవారం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, లెబనాన్ మంత్రి అబ్దుల్లా బవూ హబీబ్ న్యూయార్క్‌లో భేటీ అయ్యారు. బీరుట్‌పై ఇజ్రాయెల్ వాయుసేన దాడులను వాంగ్ యీ ఖండించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై వారు చర్చించుకొన్నట్లు చైనా విదేశాంగశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పరిస్థితులు ఎంతలా మారినా.. బీజింగ్ మాత్రం న్యాయం వైపే బలంగా నిలబడుతుందని పేర్కొంది. లెబనాన్ సహా అరబ్ సోదరులకు చైనా మద్దతు ఉంటుందని ప్రకటించింది. "లెబనాన్‌లో కమ్యూనికేషన్ పరికరాల పేలుళ్లు సహా.. ప్రాంతీయంగా జరుగుతున్న పరిణామాలను చైనా జాగ్రత్తగా గమనిస్తోంది. పౌరులపై విచక్షణారహితంగా జరిగిన దాడిని చైనా వ్యతిరేకిస్తోంది" అని వాంగ్‌యీ ఈ భేటీ సందర్భంగా వెల్లడించారు. చైనా పశ్చిమాసియాలో శాంతి కోసం పనిచేస్తోందని వాంగ్ పేర్కొన్నారు. అరబ్ సమాజం, అంతర్జాతీయ మిత్రులతో కలిసి దీనిని కొనసాగిస్తామని వెల్లడించారు. హింసకు హింసతో పరిష్కారం లభించదని అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాల అతిపెద్ద మానవతా సంక్షోభానికి కారణమవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. అంతర్జాతీయ సమాజం స్పష్టమైన వైఖరిని అనుసరించాలని, అరబ్ దేశాలు ఏకం కావాలని సూచించారు.ఇప్పటివరకు గాజాకు పరిమితమైన హమాస్-ఇజ్రాయెల్ పోరు.. ఇప్పుడు లెబనాన్ వైపునకు విస్తరించింది. గత మంగళవారం పేజర్లు, బుధవారం వాకీటాకీల పేలుళ్లు, శుక్రవారం హెజ్‌బొల్లా అగ్రశ్రేణి కమాండర్ల మరణంతో ఉద్రిక్తతలు సోమవారం పతాక స్థాయికి చేరుకున్నాయి. దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర స్థాయిలో విరుచుకుపడింది.

# టార్గెట్ అలీ కరకీ.. హెజ్‌బొల్లా కోసం ఇజ్రాయెల్ వేట..!



అమరావతి : హెజ్‌బొల్లా చీఫ్ నస్రుల్లా కీలక కమాండర్‌ను మట్టుబెట్టాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. ఇప్పటికే దాదాపు ఆరుగురిని తుదిముట్టించిన ఆ ఐడీఎఫ్ దళాలు తాజాగా అలీ కరాకీ అనే కమాండర్ కోసం వేట మొదలుపెట్టాయి.నిన్న రాత్రి అతడిని లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడిని నిర్వహించాయి. కానీ, అతడు సురక్షితంగానే రహస్య ప్రదేశంలో ఉన్నట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ దళాలు ఆచితూచి స్పందించాయి. తాము చేసిన దాడి ఫలితాలను తర్వాత వెల్లడిస్తామన్నాయి.ప్రస్తుతం కరాకీ హెజ్‌బొల్లా దక్షిణ కమాండ్‌కు చీఫ్‌గా పనిచేస్తున్నాడు. సౌత్ లెబనాన్‌లో హెజ్‌బొల్లా కార్యకలాపాలు మొత్తం అతడి కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. జిహాద్ కౌన్సిల్ సభ్యుడిగా కూడా పని చేస్తున్నాడు. అతడి కింద నాసర్ రీజనల్ డివిజన్, అజీజ్ రీజనల్ డివిజన్, బదెర్ రీజనల్ డివిజన్‌లు ఉన్నాయి.

**ఇబ్రహీం అకిల్ స్థానంలోకి**

కరాకీని ఇటీవల మరణించిన హెజ్‌బొల్లా నెంబర్-2 నాయకుడు, రద్వాల్ ఫోర్స్ అధినేత ఇబ్రహీం అకిల్ స్థానంలో నియమించినట్లు సౌదీ అరేబియాకు చెందిన అల్ హదాత్ కథనంలో పేర్కొంది. అతడితో పాటు మరో సీనియర్ కమాండర్ తలాల్ హమియా కూడా ముఖ్య బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొంది.ఇటీవల సైన్యంలో కీలక విభాగంగా ఉన్న రద్వాల్ యూనిట్‌పై దాడి జరిగింది. దీనికి ఆపరేషన్స్ కమాండర్ ఇబ్రహీం అకిల్ నేతృత్వం వహించాడు. యూనిట్ సభ్యులతో సమావేశమైన సమయంలోనే ఈ దాడి జరిగినట్లు సమాచారం. హెజ్‌బొల్లా అత్యున్నత సైనిక విభాగమైన జిహాద్ కౌన్సిల్‌లోనూ గతంలో పనిచేసిన ఆయన.. 1980ల్లో ఈ సంస్థ జరిపిన అనేక దారుణమైన దాడుల్లో భాగస్వామి అయ్యాడు.

**ఇళ్లల్లో క్షిపణులు.. ఫొటోలు విడుదల**

హెజ్‌బొల్లా దళాలు సాధారణ పౌరుల ఇళ్లల్లో భారీగా క్రూజ్, ఇతర క్షిపణుల ప్రయోగ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. పైకి సాధారణ భవనంలాగే ఉన్నా..

# లెబనాన్‌లో నరమేధం- హాహాకారాలు

లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు బ్రేకులు పడట్లేదు. మరింత తీవ్రతరం అయ్యాయి. 48 గంటలుగా ఏకధాటిగా మిస్సైళ్ల వర్షం కురుస్తోంది. జనావాసాలను సైతం లెక్కచేయట్లేదు ఇజ్రాయెల్.క్షిపణులు, అత్యాధునిక డ్రోన్ల సహకారంతో శక్తిమంతమైన బాంబు దాడులను కొనసాగిస్తోంది.ఈ ఘటనల్లో ఇప్పటివరకు 496 మంది దుర్మరణం పాలయ్యారు. 1,600 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రుల్లో మృత్యువుతో పోరాడుతున్నారు. వారిలో చాలామంది పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు.లెబనాన్‌లో గల హెజ్బొల్లా మిలిటెంట్ల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు కొనసాగిస్తోంది ఇజ్రాయెల్. దీనికోసం ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అత్యంత శక్తిమంతమైన, ఆధునిక ఆయుధాలను ఉపయోగిస్తోంది. తేలికపాటి మిస్సైళ్లను సైతం మోసుకెళ్లే సామర్థ్యం గల డ్రోన్లను ప్రయోగిస్తోన్నట్లు తెలుస్తోంది.మొన్నటికి మొన్న లెబనాన్‌లో పేజర్ల పేలుళ్లు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 10 మంది హెజ్బొల్లా ఉగ్రవాదులు, వారి సానుభూతిపరులు దుర్మరణం పాలయ్యారు. 4,000 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. రక్తమోడుతున్న స్థితిలో ఆసుపత్రుల్లో అడ్మిట్ అయ్యారు.ఈ ఘటనతో మధ్య- తూర్పు దేశాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ పేలుడుకు ఇజ్రాయెల్ ప్రధాన కారణమంటూ లెబనాన్ మండిపడుతోంది. దీనికి కొనసాగింపుగా ఇజ్రాయెల్ తాజాగా ఈ భారీదాడులకు పాల్పడినట్లు అంచనా వేస్తోన్నారు విశ్లేషకులు.లెబనాన్‌లో మొత్తంగా 1,300లకు పైగా హెజ్బొల్లా స్థావరాలపై ఈ దాడులు సాగినట్లు అక్కడి మీడియా పేర్కొంది. ఇజ్రాయెల్ వైమానిక దాడులు సోమవారం తెల్లవారు జామున 6:30 గంటలకు మొదలయ్యాయని తెలిపింది. సిడాన్, మర్జయాన్, నబాటి, టయర్, జెజీన్, జెహ్రానీ జిల్లాలతో పాటు తూర్పు ప్రాంతంలోని జహ్లేయ్, బాల్బెక్, హెర్మెల్ రోజంతా దాడులు సాగాయి.మృతుల సంఖ్యను లెబనాన్ అధికారికంగా ధృవీకరించింది. తాజాగా చోటు చేసుకున్న దాడుల్లో 492 మంది మరణించినట్లు ఆ దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ వెల్లడించింది. మృతుల్లో 35 మంది పిల్లలు, 58 మంది మహిళలు ఉన్నట్లు వివరించింది. 20 సంవత్సరాల్లో ఇంత భారీగా మారణహోమం ఎప్పుడూ సంభవించలేదని తెలిపింది. అత్యంత ఘోర దాడిగా అభివర్ణించింది.

# దేశవ్యాప్తంగా మధ్యంతర ఎన్నికలు ఎప్పుడు ఉండొచ్చు? తాజా అంచనాలివే..!




దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ తాజాగా ఆమోద ముద్ర వేసింది. అదే సమయంలో తమ హయాంలోనే జమిలి ఎన్నికలు నిర్వహించి తీరుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తేల్చిచెప్పేశారు.దీంతో వచ్చే ఐదేళ్లలోపే మధ్యంతర ఎన్నికలు తప్పవని తేలిపోయింది. అయితే ఈ జమిలి ఎన్నికలు దాదాపుగా ఎప్పుడు ఉండొచ్చన్న దానిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే జమిలి కోసం చేయాల్సిన కీలక మార్పులే కారణం.

**జమిలి కసరత్తు:** దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే చాలా కసరత్తే అవసరం. ఇప్పటివరకూ జమిలి ఎన్నికలు అవసరమా లేదా, వీటి వల్ల లాభనష్టాలపైనే కసరత్తు జరిగింది. కేంద్ర కేబినెట్ ఆమోదంతో జమిలి ఎన్నికల నిర్వహణ తప్పదని తేలిపోయింది. ఇప్పుడు జమిలి ఎన్నికలు ఎప్పుడు పెట్టాలన్న దానిపై కసరత్తు జరగాల్సి ఉంది. దీనికోసం ముందుగా పార్లమెంట్ లో మూడింట రెండొంతుల మెజార్టీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలి. ఇది జరిగిపోతే ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదముద్ర, ఎన్నికల షెడ్యూల్స్ ఖరారు వంటి చర్యలు వేగవంతమవుతాయి.

**జమిలి బిల్లు :** పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు, దానికి రాష్ట్రపతి ఆమోదం కూడా కష్టం కాకపోవచ్చు. కాబట్టి ఆ తర్వాత జరిగే కసరత్తు ఏంటో తెలుసుకుందాం. జమిలి ఎన్నికల కోసం ఎన్నో కొన్ని అసెంబ్లీల పదవీకాలం పొడిగించడం, మరికొన్ని అసెంబ్లీల పదవీకాలం తగ్గించాల్సి ఉంటుంది. అయితే వీటి సంఖ్య ఎంత తక్కువ ఉంటే అన్ని సమస్యలు తగ్గుతాయి. కాబట్టి వీటి ఆధారంగా పరిశీలిస్తే జమిలి ఎన్నికలు ఎప్పుడు ఉండొచ్చన్న క్లారిటీ వచ్చేస్తుంది.

**అసెంబ్లీల గడువు :** 2027లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీల పదవీకాలం ముగిసిన ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే 2028 ఫిబ్రవరి-మే మధ్య కర్నాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్,నవంబర్లో తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం అసెంబ్లీల పదవీకాలం పూర్తయి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అలాగే 2029లో ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, జమ్మూకశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీల పదవీకాలం ముగిసిన ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.అంటే 2027 నుంచి 2029 మధ్య ఏకంగా 24 రాష్ట్రాల ఎన్నికలు ఉంటాయి. 2029లో సార్వత్రిక ఎన్నికలు కూడా ఉంటాయి. 2027 నుంచి 2028 మధ్య అయితే 16 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. కాబట్టి 2029లో జరగాల్సిన 8 రాష్ట్రాల ఎన్నికలను, లోక్ సభ ఎన్నికలను ముందుకు జరిపితే 2028లో జమిలి ఎన్నికలు పెట్టేయొచ్చు. దీని వల్ల 2027లో ఎన్నికలు పెండింగ్ ఉన్న 7 రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం పొడిగించాల్సి ఉంటుంది. వీటిలో హిమాచల్, పంజాబ్ మినహా మిగిలిన చోట్ల బీజేపీయే అధికారంలో ఉంది. కాబట్టి ఈ 7 రాష్ట్రాల అసెంబ్లీ గడువు పొడిగిస్తే 2028లో జమిలి నిర్వహణకు అనుకూలంగా ఉంది.

# తిరుమల లడ్డూ వ్యవహారంలో అనుకోని మలుపు- తెరపై సాధువులు




అమరావతి : తిరుమల శ్రీవారి లడ్డూ తయారీపై నెలకొన్న వివాదం.. రోజుకో మలుపు తిరుగుతోంది. కలియుగ వైకుంఠంలా అలరారుతున్న, సాక్షాత్ శ్రీమహావిష్ణువే కొలువుదీరిన తిరుమలపై, అక్కడి పవిత్రతపై, స్వామివారి లడ్డూ ప్రసాదంపై వివాదం చెలరేగడం అటు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు, చేపనూనెలను వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు- గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే.ఈ వ్యవహారంపై ఆరోపణలను ఎదుర్కొంటోన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. సీబీఐ విచారణ కోసం డిమాండ్ చేస్తోన్నారు. అప్పుడే వాస్తవాలు వెలుగులోకి వస్తాయంటూ తేల్చి చెబుతున్నారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు దేనికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తోన్నారు.అదే సమయంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మరో అడుగు ముందుకేశారు. ఏకంగా తిరుమల శ్రీవారి ఆలయం మహాద్వారం వద్ద బహిరంగంగా ప్రమాణం చేశారు. తప్పు చేసివుంటే తాను, తన కుటుంబం సర్వనాశనం కావాలని వేంకటేశ్వరస్వామిని కోరుకున్నారు.ఈ క్రమంలో మరో డిమాండ్ తెర మీదికి వచ్చింది. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించే నెయ్యిలో పంది కొవ్వు, ఎద్దు కొవ్వు, చేప నూనెను కల్తీ చేసిన వారిపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలంటూ ఏపీ హిందూ సాధు పరిషత్ ఆందోళనకు దిగింది. పెద్ద ఎత్తున ధర్నా చేపట్టింది.టీటీడీ అడ్మినిస్ట్రేషన్ భవన్ వద్ద ఈ ఉదయం సాధు పరిషత్ ప్రతినిధులు ధర్నాకు దిగారు. అక్కడే బైఠాయించారు. శంఖనాదం చేశారు. ఈ ఉదంతానికి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకూడదని, వారిపై అత్యంత కఠిన చర్యలను తీసుకోవాలంటూ నినాదాలు చేశారు.ఇప్పటివరకూ కూడా ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాకపోవడం పట్ల సాధు పరిషత్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ ఆరోపణలు చేస్తోన్నారే తప్ప దీనికి కారణమైన వాళ్లపై చట్టపరంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ నిలదీస్తోన్నారు. కేసులు పెట్టకపోవడం అర్థరహితమంటూ మండిపడుతున్నారు.

# ఎన్నికలపై అప్పుడే ముమ్మర కసరత్తు





అమరావతి :ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది జార?ండ్. మహారాష్ట్రతో కలిసి ఒకేసారి పోలింగ్ జరగాల్సి ఉంది ఇక్కడ. ప్రస్తుతం హర్యానాతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం నెలకొంది.ఈ రెండు చోట్ల ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే జార?ండ్, మహారాష్ట్రల అసెంబ్లీ షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది.మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి జార?ండ్‌లో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 41. ప్రస్తుతం ఇక్కడ ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా అధికారంలో ఉంది. జార?ండ్ ముక్తి మోర్చా-కాంగ్రెస్- వామపక్షాల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నాయకత్వాన్ని వహిస్తోన్నారు.ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ సారథ్యంలోని ఎన్డీఏ, ఇండియా కూటమి. గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి జేఎంఎం- కాంగ్రెస్- వామపక్షాలు, ఈ సారి అధికారంలోకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరాలని ఎన్డీఏ ప్రయత్నాలు సాగిస్తోన్నాయి.ఈ పరిణామాల మధ్య కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్.. రాంచీలో పర్యటిస్తోన్నారు. ఆయనతో వెంట ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ ఉన్నారు. తమ పర్యటనలో భాగంగా వాళ్లు.. రాజధాని రాంచీలో విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేశారు.జార?ండ్ పోలీస్ డైరెక్టర్ జనరల్, అదనపు పోలీస్ డైరెక్టర్ జనరల్, డిప్యూటీ పోలీస్ డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్, అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్లు ఇందులో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా

# జమ్మూకశ్మీర్లో తొలిసారి ఓటేయబోతున్న పాకిస్తాన్ హిందువులు..!

అమరావతి : జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండో దశకు చేరుకుంది. ఇప్పటికే 17న తొలి దశ పోలింగ్ పూర్తి కాగా.. రేపు రెండో విడత పోలింగ్ జరగబోతోంది.వచ్చే నెల 1న మూడో విడత పోలింగ్ జరుగుతుంది. అయితే ఈసారి జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో చాలా అంశాలు తొలిసారి జరుగుతున్నాయి. ఆర్టికల్ 370 తర్వాత చోటు చేసుకుంటున్న ఈ పరిణామాల్ని దేశం ఆసక్తిగా గమనిస్తోంది. ఇందులో ప్రధానంగా తొలిసారి పాకిస్థానీ హిందువులు జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయబోతున్నారు. పశ్చిమ పాకిస్తాన్ నుంచి శరణార్థులుగా భారత్ లోకి వచ్చిన హిందూ శరణార్థి కుటుంబాలు ఈసారి పోలింగ్ లో పాల్గొంటున్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత వీరికి తొలిసారి జమ్మూకశ్మీర్ లో ఓటు హక్కు లభించింది. దీంతో వీరు ఇప్పటికే లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేశారు. ఇప్పుడు తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయబోతున్నారు. 1947లో పశ్చిమ పంజాబ్ నుంచి పాకిస్తాన్ కు వలస వెళ్లిపోయిన వీరంతా ఆర్టికల్ 370 తర్వాత తిరిగి కాశ్మీర్ కు శరణార్థులుగా తిరిగి వచ్చారు. వీరు దాదాపు 20 వేల కుటుంబాల వరకూ ఉన్నారు. అంతే కాదు ఇక్కడ ఓటు హక్కు కూడా తీసుకుని ఇప్పుడు ఓటేయబోతున్నారు. ఇతర దేశాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువులను దేశంలోకి శరణార్థులుగా తెచ్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా వీరంతా జమ్మూకశ్మీర్ కు వచ్చి ఓటర్లుగా మారిపోయారు. వీరంతా బీజేపీకి అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏపీలో చంద్రబాబు మరో కొత్త పథకం.. నెలకు రూ.10వేలు



అమరావతి : ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు ఒక్కొక్కటిగా పథకాలను అమలు చేసుకుంటూ వస్తున్నారు.వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఉన్న పథకాలకు పేర్లు మార్చి అమలు చేస్తున్నారు. తాజాగా వైఎస్సార్ లా నేస్తం పథకాన్ని న్యాయమిత్రగా మార్చారు. జూనియర్ న్యాయవాదులుగా ఉన్నవారు వృత్తిలో నిలదొక్కుకునేంతవరకు వారికి ఆర్థికంగా భరోసాగా ఉండాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం వారికి నెలకు రూ.5వేల స్టైఫండ్ ను ఇచ్చేది.

**త్వరలోనే మార్గదర్శకాల జారీ**

ఇకనుంచి వారికి నెలకు గౌరవ వేతనం కింద రూ.10వేలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. న్యాయశాఖపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. జూనియర్ న్యాయవాదుల శిక్షణ కోసం అకాడమీ ఏర్పాటు చేయడంతోపాటు పెంచిన రూ.10వేలకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేయాలంటూ అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో దీనికి సంబంధించిన విధివిధానాలు, మార్గదర్శకాలు అతి త్వరలోనే ప్రభుత్వం విడుదల చేయబోతోంది. అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా అంతర్జాతీయ న్యాయ కళాశాలను ఏర్పాటు చేయబోతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఈ దిశగా కసరత్తులు ప్రారంభమయ్యాయి.

**కేంద్రానికి హైకోర్టు బెంచ్ కోసం ప్రతిపాదనలు**


ఎన్నికల సమయంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామంటూ తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చింది. ఆ హామీని అమలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. త్వరలోనే దీనిపై కేబినెట్ తీర్మానం చేయబోతోంది. ఈ సందర్భంగా న్యాయశాఖకు సంబంధించిన అధికారులు ప్రాసిక్యూషన్ పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. నేరానికి పాల్పడితే కఠిన శిక్ష తప్పదు అనేలా నిందితులకు భయం కలిగించాలని, అలాగే ప్రభుత్వ ఆస్తులను ఎవరైనా ఆక్రమిస్తే న్యాయస్థానాలను ఆశ్రయించాలని, అనవసరమైన వివాదాలకు పోవద్దని హితవు పలికారు.

# ఆకాశంలో మరో అద్భుతం: భూమికి సమీపంలో అతిపెద్ద గ్రహశకలాలు..వాటి సైజ్ ఎంతంటే..?



అమరావతి : సెప్టెంబర్ 25వ తేదీ 2024న ఆకాశంలో ఓ అరుదైన సంఘటన దర్శనమివ్వనుంది. రెండు గ్రహశకలాలు,ఒకటి విమానం పోలిక మరొకటి బస్సు పోలికలో ఉన్న గ్రహశకలాలు భూమిని దాటి తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాయి.ఆస్టరాయిడ్ 2024 RO11గా పేర్కొనబడిన ఈ జంటలో పెద్దది, విమానం కొలతలతో ఉంట, 120 అడుగుల వరకు విస్తరించి ఉంది. కొత్తగా కనుగొనబడిన ఈ అంతరిక్ష శిల సుమారు 4,580,000 మైళ్ల సౌకర్యవంతమైన మార్జిన్‌లో భూమికి సమీపంలో ప్రయాణిస్తోంది. ఇక మరొక గ్రహశకలం 2020 GE, 26 అడుగుల పొడవుతో, పరిమాణంలో బస్సును పోలి ఉంటుంది. భూమిని కేవలం 410,000 మైళ్ల దూరంలో స్కిమ్మింగ్ చేస్తూ సమీప మార్గంలో ప్రయాణించనుంది. వాటి గంభీరమైన పరిమాణాలు మరియు సామీప్యత ఉన్నప్పటికీ, ఈ ఖగోళ వస్తువులు భూమికి ఎటువంటి ముప్పును కలగజేయవని %చీూూా% అనుబంధ సంస్థ జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ పేర్కొంది.కాస్మోస్ యొక్క అద్భుతాల గురించి ఆసక్తిగా ఉన్నవారికి, ఈ గ్రహశకలాలు ఒక ప్రత్యేకమైన వీక్షణ అవకాశాన్ని అందిస్తాయి. ప్రత్యేకమైన టెలిస్కోప్‌లతో ఆసక్తిగల వారు ఈ అద్భుతాన్ని వీక్షించొచ్చు. ఈ ఖగోళ వస్తువుల పట్ల ఉన్న ఆకర్షణ కేవలం వారి తక్షణ ఫ్లైబైస్‌కే పరిమితం కాదు.ఈ అంతరిక్ష శిలల్లో ఎక్కువ భాగం మన గ్రహం మీదుగా ప్రమాదకరం లేకుండా ప్రయాణిస్తున్నప్పటికీ, కొన్ని ఆసక్తి రేకించే విషయాలు అధ్యయనంలో ఉపయోగపడుతాయి.కాస్మిక్ బ్యాలెట్‌కు జోడిస్తూ, 2024 RK7 అని పేరు పెట్టబడిన మరో గ్రహశకలం సెప్టెంబర్ 25 (బుధవారం)న కనిపించనుంది. ఈ గ్రహశకలం, 2024 RO11 కంటే కొంచెం చిన్నది, 100 అడుగుల వ్యాసం కలిగి ఉంది. ఈ సంఘటన మన సౌర వ్యవస్థ యొక్క డైనమిక్ స్వభావాన్ని నొక్కి చెబుతుంది, ఇక్కడ వివిధ పరిమాణాల గ్రహశకలాలు తరచుగా భూమి వైపు దూసుకొస్తున్నాయి. కేవలం ఒక రోజు ముందు, సెప్టెంబర్ 17న, సుమారు 950 అడుగుల వెడల్పు ఉన్న ఒక ఉల్క భూమికి దగ్గరగా వచ్చింది. దాదాపు 621,000 మైళ్ల దూరంలో భూమికంటే ముందు చంద్రుడి సమీపానికి వెళ్లింది.భూమికి సమీపంలో ఉన్న ఈ వస్తువులను పర్యవేక్షించడంలో %చీూూా% యొక్క ఆస్టరాయిడ్ వాచ్ వెబ్‌సైట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది 150 మీటర్ల వ్యాసం కంటే ఎక్కువ. భూమికి సమీప పరిధిలోకి వచ్చినట్లయితే, ఏదో వస్తువు భూమికి సమీపంలో వస్తున్నట్లుగా అది గుర్తిస్తుంది. వెబ్‌సైట్‌లోని డ్యాష్‌బోర్డ్ అటువంటి గ్రహశకలాలు,తోకచుక్కల గురించి సవివరమైన సమాచారాన్ని అందిస్తోంది. అవి భూమికి దగ్గరగా వచ్చే తేదీ, వాటి సుమారు వ్యాసం, సాపేక్ష పరిమాణం మరియు భూమి నుంచి ఎంత దగ్గరగా లేదా దూరంలో ఉందో తెలుపుతుంది.భూమి ఈ ఖగోళ సందర్శకుల మధ్య దూరాన్ని అర్థం చేసుకోవడం వారి ప్రయాణాలను దృష్టిలో ఉంచుకోవడంలో సహాయపడుతుంది.భూమికి చంద్రుడికి మధ్య సగటు గ్యాప్ సుమారు 239,000 మైళ్లు (385,000 కిలోమీటర్లు) ఉంటుంది. ఇది ఈ ఫ్లైబైస్ యొక్క సామీప్యాన్ని అంచనా వేయడానికి తులనాత్మక స్థాయిని అందిస్తుంది.

# సెక్షన్ 17 ఏ- సిద్ధరామయ్యకు బిగ్ షాక్..!



అమరావతి : కర్ణాటకలో రాజకీయ ప్రకంపనలను సృష్టిస్తోన్న మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో చోటు చేసుకున్నట్లుగా భావిస్తోన్న భారీ కుంభకోణం వ్యవహారం మరో మలుపు తిరిగింది.ఈ అంశంపై ఆ రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు బిగ్ షాక్ ఇచ్చింది. విచారణను ఎదుర్కొనాల్సిందేనని తేల్చి చెప్పింది.కొద్దిరోజులుగా ముడా కుంభకోణం.. కర్ణాటకలో రోజూ వార్తల్లో ఉంటూ వస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో సిద్ధరామయ్య ప్రమేయం ఉందని, ఆయనకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతూ వస్తోన్నాయి. ప్లాట్ల కేటాయింపులో అవినీతికి పాల్పడ్డారనే విమర్శలను ఎదుర్కొంటోన్నారు.దాదాపుగా 55 కోట్ల రూపాయలు విలువ చేసే ప్లాట్లను తన భార్య పార్వతి పేరు మీద బదలాయించినట్లు ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపిస్తోన్నారు. ఈ అంశంపై గతంలో ప్రతిపక్ష బీజేపీ- జనతాదళ్ (సెక్యులర్) నాయకులు పలుమార్లు ఆందోళనలు సైతం చేపట్టారు.ఈ వ్యవహారంలో సిద్ధరామయ్యను విచారించాల్సిన అవసరం ఉందనే డిమాండ్ వినిపించింది. దీనికి అనుగుణంగా- టీజే అబ్రహం, ప్రదీప్, స్నేహమయి కృష్ణ.. రాజ్‌భవన్‌ను ఆశ్రయించారు. సిద్ధరామయ్యను విచారించడానికి అనుమతులు ఇవ్వాలంటూ దరఖాస్తును దాఖలు చేసుకున్నారు. ముడా స్కాంకు సంబంధించిన్న కొన్ని కీలక డాక్యుమెంట్లను వాటికి జత చేశారు.దీనిపై జులై 26వ తేదీన గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్.. సిద్ధరామయ్యకు షోకాజ్ నోటీసును జారీ చేశారు. దీనికి వారం రోజుల్లోగా సంతృప్తికరమైన వివరణలు, సమాధానాలను ఇవ్వాలంటూ ఆదేశించారు. దీన్ని తప్పు పట్టింది కర్ణాటక ప్రభుత్వం. దీనికి స్పందించాల్సిన అవసరం లేదంటూ ఆగస్టు 1వ తేదీన ఓ ప్రకటన విడుదల చేసింది.సిద్ధరామయ్య నుంచి సంతృప్తికర వివరణ అందకపోవడంతో విచారణకు ఆదేశించారు గవర్నర్. దీన్ని సవాల్ చేస్తూ ఆయన ఈ ఉదయం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని వివరించారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎలాంటి తప్పులూ చేయలేదని అన్నారు.ఆ పిటీషన్లను విచారణకు స్వీకరించింది హైకోర్టు. అప్పట్లో తాత్కాలికంగా ఆయనకు ఊరట ఇచ్చింది. అప్పటికప్పుడు విచారణ జరిపించడంపై స్టే మంజూరు చేసింది. సిద్ధరామయ్య దాఖలు చేసిన పిటీషన్లన్నింటినీ కూడా హైకోర్టు కొట్టివేసింది.

# 'I will stand beside Yunus, come what may'

Bangladesh's army chief vowed to back the country's interim government "come what may" to help it complete key reforms after the ouster of Prime Minister Sheikh Hasina, so that elections could be held within the next 18 months.General Waker-uz-Zaman and his troops stood aside in early August amid raging student-led protests against Hasina, sealing the fate of the veteran politician who resigned after 15 years in power and fled to neighbouring India.In a rare media interview, Zaman told Reuters at his office in the capital Dhaka on Monday that the interim administration led by Nobel laureate Muhammad Yunus had his full support and outlined a pathway to rid the military of political influence."I will stand beside him. Come what may. So that he can accomplish his mission," Zaman, bespectacled and dressed in military fatigues, said of Yunus.The pioneer of the global microcredit movement, Yunus has promised to carry out essential reforms to the judiciary, police and financial institutions, paving the way to hold a free and fair election in the country of 170 million people.Following the reforms, Zaman - who took over as the army chief only weeks before Hasina's ouster - said a transition to democracy should be made between a year and a year-and-a-half, but underlined the need for patience."If you ask me, then I will say that should be the time frame by which we should enter into a democratic process," he said.Bangladesh's main two political parties, Hasina's Awami League and its bitter rival Bangladesh Nationalist Party, had both previously called for elections to be held within three months of the interim government taking office in August.Yunus, the interim administration's chief adviser, and the army chief meet every week and have "very good relations",

# Chandrababu Naidu telling 'raw lies', Tirupati devotees shouldn't believe Andhra CM, says BJP's Subramanian Swamy

Amidst a controversy over the alleged presence of animal fat in 'prasadam' laddus distributed at the Tirumala Tirupati Temple in Andhra Pradesh, BJP leader Subramanian Swamy initiated a public interest litigation (PIL) before the Supreme Court.The senior leader sought an investigation by a Court-monitored committee into the matter that has snowballed into a major controversy. The former Rajya Sabha member claimed that the laddu row was politicized causing deep hurt to crores of worshippers of Tirupati Lord Venkateshwara. Meanwhile, a Telugu media reported that Subramanian Swamy came down heavily on TDP supremo and Andhra chief minister N Chandrababu Naidu for using the matter for political mileage. He minced no words in his criticism of the BJP ally, and went on to add that the TDP-led alliance will not complete its tenure in the state, Sakshi.com said in a report.Subramanian Swamy said devotees of Tirupati temple should not believe Chandrababu Naidu's words who is "telling raw lies". The Supreme Court should monitor the investigation so that the guilty are found and not the Special Investigation Team (SIT) formed by the Naidu government."Devotees of Shrivari should not believe the words of Chandrababu. Chandrababu committed a great sin by using Srivara for his political selfishness. Defeat is inevitable for Chandrababu who is spreading evil propaganda against Srivari. Chandrababu's government will not survive for five years," Sakshi.com quoted Swamy as telling them in an interview."Chandrababu is telling raw lies. The investigation should be conducted under the supervision of the Supreme Court and not by the SIT appointed by Chandra babu. Who is guilty in this case should be found. This case should be decided in the court itself," he added.In the PIL, Swamy mentioned in the PIL that "certain individuals to make a political statement out of the" development. He requested the apex court to direct the Andhra Pradesh government to file a detailed report on the source and sampling of the ghee used for making the laddus."In the light of the severe political rebuttal and also in the light of the aggravated sense of hurt in the minds of the crores of worshippers of Lord Venkateshwara, and a propaganda, completely insensitive to the nature of the present fact situation, by leaking to the media houses, the contents of a lab report, the Petitioner prays for a committee under the monitoring of this Court/or under a Retd. Judge of this Hon'ble Court to be formed", Live



Law quoted Swamy's petition as stating.

**Animal fat in Tirumala laddus: The controversy**

Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu's claim that animal fat was used in preparing Tirupati laddus during the previous YS Jagan Mohan Reddy-led government in the southern state has triggered a massive political row.The YSR Congress Party has accused Naidu of indulging in "heinous allegations" for political gains and the ruling Telugu Desam Party (TDP) in the state circulating a laboratory report to back its claim.Two days later, on September 20, Tirumala Tirupati Devastha nams (TTD) Executive Officer J Shya zmala Rao told a press conference that lab tests had revealed the presence of animal fat and lard in the chosen samples and the board is in the process of blacklisting the contractor who supplied "adulterated" ghee.

# Ex-AAP leader Prashant Bhushan's dig at Delhi CM Atishi




Former Aam Aadmi Party (AAP) leader and Supreme Court lawyer Prashant Bhushan took a dig at Delhi chief minister Atishi saying that she might place Arvind Kejriwal's slippers on the CM's chair and claim that the slippers are running the government. Prashant Bhushan's response came after Atishi, who took charge as the eighth chief minister of the national capital, sat on a different chair leaving the seat used by her party chief Arvind Kejriwal vacant."She might as well keep Kejriwal's slippers on the CM's chair & say that the slippers are running the government!" wrote Prashant Bhushan in a post on X (formerly Twitter).After taking charge, the newly appointed chief minister said just as Bharat placed Lord Ram's 'khadaun' (sandals) on the throne, she would lead the Delhi government for the next four months."I have taken charge as the chief minister of Delhi today and accepted this responsibility. My feelings today are the same as Bharat's when Lord Ram went into exile for 14 years and Bharat had to manage the governance of Ayodhya," said Atishi.Delhi BJP president Virendra Sachdeva criticised Atishi's actions, saying, "This is a mockery of the Constitution. If she did not want to sit in the chair, why did she become the Chief Minister? Why did she take an oath? If she doesn't occupy the chair, who will work for Delhi? Electricity bills are skyrocketing; who will pay for drinking water?"He further urged Aam Aadmi Party (AAP) leaders to stop ridiculing the Constitution, asserting that Atishi is disrespecting both constitutional norms and the position of the chief minister.He further said that AAP leaders are preoccupied with cleaning Kejriwal's image. "They are determined to portray Kejriwal as an idealist and her as helpless. This is not a masterstroke; it is playing with the public," Virendra Sachdeva added.

# At least 6 former TTD board members had BJP links, approved the now-controversial ghee supplier

As the dust settles down on the Tirupati laddu row in Andhra Pradesh, things seem to appear more clearly.After Tirupati Tirumala Devasthanam (TTD) Executive Officer categorically denied the use of adulterated ghee in preparing Sri Vari Laddu, contradicting Chief Minister Chandrababu Naidu's claims of "animal fat" use, the focus is now shifting to where and when things went awry, if at all as claimed.

The TDP-JSP-BJP coalition's NDA government in Andhra Pradesh has been lashing out at former Chief Minister Jagan Mohan Reddy for "desecration" of Tirumala temple.Deputy Chief Minister Pawan Kalyan has undertaken an 11-day "penance to atone for sins" by the previous government. The same Pawan Kalyan on Monday, 23 September, said his government wasn't "blaming" Jagan."As a former CM, he (Jagan) could have just said let the law take its course. There is no need for him to defend. We are not blaming him. We are saying the board constituted under him did this, they are responsible," Pawan Kalyan told reporters.SIT to probe Tirupati laddu row: Andhra CM TTD an autonomous body His statement, differentiating the TTD board from Jagan Mohan Reddy, comes barely a day after Nara Lokesh landed himself in a spot over Tirupati laddu blame game.In his bid to defend the two-month delay in making the July lab report on ghee sample public, Nara Lokesh said TTD was an autonomous institution and the chief minister's role was limited to appointing its board members.Supporters of YSRCP were quick to ask Lokesh why the same logic didn't apply when his party held YS Jagan responsible for the alleged irregularities. If TDP were to continue holding the former



TTD board responsible, it may have to extend the criticism to people linked to its ally, the BJP as well.Interestingly, the former TTD board comprised at least six members with links to BJP. The former TTD board - who the NDA government in Andhra is holding responsible for approving tenders to vendors who supplied subpar ghee - even had a BJP MLA from Karnataka as its member.Tirumala temple's rich history and significance of the iconic laddu 'prasadam'

**BJP links with the TTD board**

In August 2023, by order of then Chief Minister Jagan Mohan Reddy, 24 members were appointed to the TTD board. Among those appointed was BJP's MLA from Karnataka, SR Vishwanath.Another member, Krishna Moorthy Vaithiyanathan from Tamil Nadu is said to have been recommended to the board via the recommendation of a powerful union minister.Three more members- Amol Kale, Milind Keshav Narvekar, and Bora Saurabh from Maharashtra were recommended by the NDA government's top leaders from Shiv Sena (Shinde) and BJP.Another member, Dr Shankar from Tamil Nadu, a former BJP state unit office bearer is said to have been backed by another union minister.The links between these ex-members of the TTD board and BJP were extensively reported at the time of the appointment.Behind Tirumala laddu row: Politics, blame game and a push to take over temples

**Approval of AR Diary as supplier**

It was the TTD board, inclusive of members with BJP links, that approved the now-controversial AR Dairy from Tamil Nadu as a supplier for ghee.AR Dairy applied to participate in the TTD ghee auction for the very first time in November last year. Through the reverse auctioning process, AR Dairy won the bid quoting the lower price per litre of ghee.According to the TTD EO, the tenders were called on 12 March, 2024, and finalised on 8 May, 2024. The supply started on 15 May, 2024. AR Dairy sent its supplies in June and July.While six earlier consignments were tested, passed and accepted, four consignments in July were found to be adulterated which led to its rejection and return.Sources from TTD's Ghee committee told South First that they had warned the former TTD board against approving a supplier who had bid barely ?320 per kg of ghee.At such low prices, the ghee committee members had warned that quality is most likely to be compromised. The board members seemingly pointed to rules that mandate accepting the lowest bidder to override the ghee committee's recommendations.The underlying justification was that the consignment could always be rejected if found to be subpar. Rejecting poor-quality supplies isn't new to TTD. Dozens of consignments have been returned in the past for failing to meet quality standards.Given that BJP-linked persons were also part of the TTD board that the Naidu government is now blaming for alleged irregularities, will NDA blame NDA is the question.

రాయల్ సినిమా







# రాశీ వన్స్ మోర్.. స్టన్నింగ్ పిక్స్ చూశారా?



ఢిల్లీ బ్యూటీ రాశీ ఖన్నా.. యూత్ లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. మద్రాస్ కేఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అమ్మడు.. మనం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో హీరోయిన్ గా మారింది. ఆ సినిమాలో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాల్లో యాక్ట్ చేసింది. మధ్యలో విలన్ మూవీతో మలయాళం సినీ ఇండస్ట్రీలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది.ఇమైక్కా నొడిగల్ సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశీ ఖన్నా.. ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టి తన సత్తా చాటింది. అలా కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ లో నటిస్తోంది అమ్మడు. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2024లో ఇప్పటికే యోధ, అరణ్మనై 4 సినిమాలతో పలకరించింది. త్వరలో గోద్రా రైలు దహన కాండ ఆధారంగా రూపొందుతోన్న ది సబర్మతీ రిపోర్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది రాశీ ఖన్నా.నవంబర్ 15న విడుదల కానున్న ఆ మూవీలో కీలక పాత్ర పోషిస్తోంది అమ్మడు. తెలుగులో చివరగా పక్కా కమర్షియల్ సినిమాతో సందడి చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకు కనిపించలేదు. ఇప్పుడు తెలుసు కదా మూవీ చేస్తోంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. రాశీ ఖన్నా సెకండ్ హీరోయిన్ గా మెరవనుంది. లాంగ్ బ్యాక్ తర్వాత టాలీవుడ్ లో సందడి చేయనుంది అమ్మడు.అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో మైమరపిస్తుంటోంది రాశీ ఖన్నా. క్లీవేజ్, థైస్ షోతో నెట్టింట ఎప్పటికప్పుడు హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తుంటోంది. గ్లామర్ డోస్ బాగా పెంచేసి.. రకరకాల ఫోటో షూట్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తుంటోంది. తన అందచందాలతో నెట్టింట భారీ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తన గ్లామరస్ పిక్స్ తో ఆకట్టుకుంటూ.. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది రాశీ ఖన్నా.తాజాగా క్రేజీ పిక్స్ షేర్ చేసింది. ఫ్లోరల్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. టీ తాగుతూ నేచర్ ను ఎంజాయ్ చేస్తున్న ఫోటో పోస్ట్ చేసింది. మరోసారి థైస్ షోతో సెగలు రేపింది. వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. నవ్వుతోనే మాయ చేసింది. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నారు. మేడమ్ సార్ మేడమ్ అంతే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లవ్ సింబల్స్ తో కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తున్నారు.

# పవన్ నిర్మాతల్లో 'రిలీజ్' గొడవ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గత ఏడాది మూడు సినిమాలను పెండింగ్‌లో పెట్టి రాజకీయాల్లో బిజీ అయిపోయాడు. దాదాపు ఏడాది నుంచి ఆయన సినిమాల చిత్రీకరణలు జరగట్లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చాక పవన్ ఏకంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అయిపోవడంతో బాధ్యతలు పెరిగిపోయాయి. వెంటనే సినిమాల గురించి ఆలోచించే పరిస్థితి లేకపోయింది. ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు గడిచింది. ఇంకా పవన్ తీరిక చేసుకోలేకపోతున్నాడు. ఆయన ఎప్పుడు అందుబాటులోకి వస్తాడు.. పెండింగ్‌లో ఉన్న సినిమాల్లో దేన్ని ముందు పట్టాలెక్కిస్తాడు అనే విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది.మూడు మూవీస్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్'కు అయితే వెంటనే మోక్షం లభించే సంకేతాలు కనిపించడం లేదు. హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల మేకర్స్ మాత్రం షూటింగ్‌కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రెండు బృందాల్లోనూ యాక్టివిటీ మొదలైంది.ఐతే పవన్ ఎప్పుడు ఏ సినిమా పూర్తి చేస్తాడనే విషయంలో స్పష్టత లేకున్నా.. ఈ రెండు చిత్రాలూ విడుదల కోసం ముహూర్తాలు చూసేసుకున్నాయి. ముందు తమ సినిమానే పూర్తవుతుంది, విడుదలవుతుంది అనే ధీమాతో 'ఓజీ' టీం మార్చి నెలాఖరులో విడుదలకు డేట్ చూసుకుంది. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేసే క్రమంలో రిలీజ్ డేట్ ప్రకటిద్దాం అనుకున్నారు. కానీ ఈలోపే 'హరి హర వీరమల్లు' టీం లైన్లోకి వచ్చేసింది. మార్చి 28న తమ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించేసింది. ఇది 'ఓజీ' టీంకు మింగుడుపడలేదని తెలుస్తోంది.'హరిహర వీరమల్లు'తో పోలిస్తే 'ఓజీ'లో మిగిలిన సీన్లే తక్కువ. పవన్ అందుబాటులోకి వస్తే తక్కువ రోజుల్లో ఆ షూట్ పూర్తి చేసేస్తారు. తమ సినిమాకే హైప్ ఎక్కువ ఉన్న నేపథ్యంలో దాన్ని రిలీజ్ చేస్తే 'హరిహర వీరమల్లు'కు ప్రయోజనం అని భావిస్తున్నారు ఓజీ మేకర్స్.కానీ ఇప్పటికే తమ సినిమా చాలా ఆలస్యం అయిందని.. ముందు 'ఓజీ' వస్తే తమ సినిమాను కనీసం మూణ్నాలుగు నెలలు వెనక్కి తీసుకెళ్లాల్సి ఉంటుందని.. దీంతో మరింత నష్టం తప్పదని.. పవన్ తమ సినిమానే ముందు పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో తమ చిత్రమే ముందు థియేటర్లలోకి దిగాలని 'వీరమల్లు' టీం పట్టుబట్టినట్లు తెలుస్తోంది. దీని మీద గొడవ పడడం లాంటిదేమీ జరగలేదు కానీ.. రెండు వర్గాల మధ్య కొంత ఇబ్బందికర వాతావరణం నెలకొన్నట్లు సమాచారం.

రాయల్ స్పోర్ట్స్



# పాపం.. సర్ఫరాజ్‌కు మళ్లీ నిరాశ తప్పదా?

భారత యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్‌ను బంగ్లాదేశ్‌తో రెండో టెస్టు స్క్వాడ్ నుంచి రిలీజ్ చేసే అవకాశం ఉంది. దులీప్ ట్రోఫీ మూడో రౌండ్ మ్యాచ్‌ల కోసం ఇప్పటికే తొలి టెస్టు తుది జట్టులో అవకాశం కల్పించని విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి (సెప్టెంబర్ 27) రెండో టెస్టు ప్రారంభం కానుంది. స్క్వాడ్‌లో ఎలాంటి మార్పులు ఉండవని ఇప్పటికే బీసీసీఐ వెల్లడించింది. వచ్చే నెల తొలిరోజున ఇరానీ ట్రోఫీ కూడా ప్రారంభం కానుంది. దీంతో సర్ఫరాజ్ ఖాన్‌ను రెండో టెస్టు స్క్వాడ్‌లో నుంచి రిలీజ్ చేయాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నిర్ణయమే తీసుకుంటే.. భారత తుది జట్టులోనూ పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని క్రికెట్ వర్గాల విశ్లేషణ. రెండో టెస్టుకు వేదికైన కాన్పూర్ పిచ్ పేస్‌కు అనుకూలంగా మారుస్తుందో... లేదో అనేది చూడాలి. ఒకవేళ ఫాస్ట్ బౌలింగ్‌కు సహకరించేలా పిచ్‌ను తయారుచేస్తే.. తొలి టెస్టులో బరిలోకి దిగిన తుది జట్టే రెండో మ్యాచ్‌లోనూ ఆడటం ఖాయం.

**రెస్టాఫ్ ఇండియాతో పోరు**

రంజీ ట్రోఫీ 2023–24 ఛాంపియన్ ముంబయి ఇరానీ ట్రోఫీలో అక్టోబర్ 1న రెస్టాఫ్ ఇండియాతో తలపడనుంది. అటల్ బిహారీ వాజ్‌పేయీ ఏకనా స్టేడియం వేదికగా ఇరానీ ట్రోఫీ జరగనుంది. "భారత చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నిశితంగా ఈ అంశాన్ని గమనిస్తున్నాడు.

# ఐపీఎల్ 2025.. రోహిత్‌తోపాటు ఈ ఆరుగురికి నో రిటెన్షన్!




ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఈసారి జట్లలో పెనుమార్పులు జరిగే అవకాశం ఉంది. రిటెన్షన్, రైట్ టు మ్యాచ్ నిబంధనలు ఇంకా వెలువడలేదు.ఎంతమందిని తమ వద్ద అంటిపెట్టుకొనే వీలుందని ఫ్రాంచైజీలకు కూడా తెలియడం లేదు. అయితే, అయిదుగురిని రిటైన్ చేసుకొనేలా ఇప్పటికే పలు ఫ్రాంఛైజీలు జాబితాలను సిద్ధం చేశాయి. ఎప్పట్నుంచో అనుకున్నట్లుగానే రోహిత్ శర్మను ముంబయి ఫ్రాంచైజీ వదిలేస్తుందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. అతడితోపాటు ఇతర జట్లలోనూ స్టార్లను కూడా ఆయా ఫ్రాంచైజీలు విడుదల చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. నవంబర్ రెండోవారంలో ఐపీఎల్ మెగా వేలం జరిగే అవకాశం ఉంది.రోహిత్ శర్మ: భారత కెప్టెన్, ముంబయిని ఐదుసార్లు విజేతగా నిలబెట్టిన రోహిత్ శర్మ వేరే ఫ్రాంచైజీకి వెళ్లిపోతాడని వార్తలు వస్తున్న వేళ.. ఇప్పుడు మరో కీలక సమాచారం నెట్టింట చక్కర్లు కొడుతోంది. ముంబయి ఫ్రాంచైజీనే రోహిత్‌ను విడుదల చేస్తుందట. హార్దిక్ పాండ్య సారథ్య బాధ్యతలను చేపట్టినప్పటినుంచి రోహిత్‌ను ఆ ఫ్రాంచైజీ పట్టించుకోవడం లేదన్నది అభిమానుల మాట.కేఎల్ రాహుల్: గత ఐపీఎల్‌లో ఓ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత.. కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయంకా వాగ్వాదం చేస్తున్నట్లుగా ఉన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో ఈసారి కేఎల్ పక్కన తప్పుకోవడం ఖాయమని అభిమానులు అంచనా వేశారు. అందుకు తగ్గట్టుగానే తన సొంత జట్టుకు రావాలని ఉందని ఇటీవల కేఎల్ కూడా వ్యాఖ్యానించాడు. ఈ క్రమంలో రాహుల్‌ను లఖ్‌నవూ వదిలేస్తుందని ప్రచారం సాగుతోంది.ఫాఫ్ డుప్లెసిస్: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సారథిగా ఉన్న ఫాఫ్ డుప్లెసిస్ బ్యాటర్‌గా గొప్పగా ఏమీ రాణించలేదు. తన జట్టు కూడా కప్ సాధించే దిశగా సాగలేదు. అంతేకాకుండా ప్రస్తుతం 40 ఏళ్ల వయసుతో ఉన్న డుప్లెసిస్‌ను తప్పించి మరొక యువ క్రికెటర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే లక్ష్యంతో ఆర్సీబీ ఉన్నట్లు సమాచారం.వెంకటేశ్ అయ్యర్: ఐపీఎల్ 2024 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ విజేతగా నిలవడంలో వెంకటేశ్ అయ్యర్ కూడా కీలక పాత్ర పోషించాడు. ధనాధన్ ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నాడు. కేకేఆర్‌లో స్టార్లకు కొదవేం లేదు. దీంతో ఐదుగురిని మాత్రమే రిటైన్ చేసుకొనే అవకాశం మాత్రమే ఉంటే వెంకటేశ్‌ను విడుదల చేయడం ఖాయమే. కెప్టెన్ శ్రేయస్, సునీల్ నరైన్, ఆండ్రి రస్సెల్, రింకు సింగ్‌తోపాటు ఫిల్ సాల్ట్ లేదా మిచెల్ స్టార్క్‌లో ఒకరిని ఉంచుకుంటుంది. వెంకటేశ్‌ను మళ్లీ వేలంలో దక్కించుకొనే అవకాశం లేకపోలేదు.గ్లెన్ మాక్స్‌వెల్: గత ఐపీఎల్‌లో అత్యంత దారుణంగా నిరాశపరిచిన క్రికెటర్ గ్లెన్ మాక్స్‌వెల్ . గతేడాది వన్డే ప్రపంచ కప్‌లో ఆసీస్‌ను ఫైనల్‌కు చేర్చిన అతడు.. ఐపీఎల్ 2024లో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. దాదాపు 14.25 కోట్లు వెచ్చించిన అతడి నుంచి ఒక్క భారీ ఇన్నింగ్స్ కూడా రాలేదు. అటు బౌలింగ్‌లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. మెగా వేలానికి ముందు మాక్సీని ఆర్సీబీ వదులుకొనే అవకాశాలు మెండుగానే ఉన్నాయి.డేవిడ్ వార్నర్: ఆస్ట్రేలియా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన డేవిడ్ వార్నర్ కేవలం లీగ్‌ల్లో మాత్రమే ఆడతానని ప్రకటించాడు. అయితే, గత ఐపీఎల్‌లో నాణ్యమైన ప్రదర్శన చేయలేదు. దీంతో దిల్లీ క్యాపిటల్స్ మరోసారి అతడిపై నమ్మకం ఉంచి రిటైన్ చేసుకొనే అవకాశం లేదని తెలుస్తోంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన బ్యాటింగ్‌తో రాణించగల సత్తా డేవిడ్ వార్నర్ సొంతం. ఐపీఎల్ మెగా వేలంలోకి వస్తే మాత్రం మంచి ధరనే దక్కించుకోవడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# టాలీవుడ్‌లో డేవిడ్ వార్నర్ ప్రకంపనాలు



ఆస్ట్రేలియన్ మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ పరిచయం అవసరం లేదు. మైదానంలో బంతిని బలంగా మోదడంలో బౌండరీలు తరలించడంలో ఎంతటి పనిమంతుడో, అల్లు అర్జున్ పాటలకు డ్యాన్సులు వేయడంలోను అంతే సిద్ధహస్తుడు. కారణం ఏదైనా అతడు తెలుగు ఆడియెన్ కి, భారతీయ వినోద ప్రియులకు ఎంతో ఆప్తుడు అయ్యాడు. ముఖ్యంగా బన్ని నటించిన పుష్ప సినిమాలో పాటలకు స్టెప్పులేసిన వార్నర్ ని తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. అతడిని మనవాళ్లు వోన్ చేసుకుని అభిమానిస్తున్నారు. వార్నర్ కల్మషం లేని స్పూఫ్ వీడియోలు ఇంటర్నెట్ లో సెన్సేషన్ గా మారుతుంటాయి.అయితే ఇప్పుడు వార్నర్ మాఫియా డాన్ గా మారి గన్ తో ఫైట్ చేస్తున్న కొన్ని వీడియోలు, ఫోటోలు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. అతడు ఉన్నట్టుండి ఇలా మారాడేమిటి? అంటూ అందరూ సందేహిస్తున్నారు. అతడి వేషధారణ చూడగానే కచ్చితంగా తన ఫేవరెట్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2లో నటిస్తున్నాడా? అన్న సందేహాలు కలిగాయి. కానీ అతడు నటిస్తున్న సినిమా రాబిన్ హుడ్. నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'రాబిన్‌హుడ్'లో అతిధి పాత్రతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నాడట. ఛలో, భీష్మ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకీ కుడుముల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.వార్నర్ తన సినిమా సన్నివేశాల కోసం ఆస్ట్రేలియాలో షూట్ చేస్తున్న ఫోటోలతో సోషల్ మీడియా లో సందడి పరాకాష్ఠకు చేరుకుంది. హార్డ్ హిట్టర్ నటనా ఆరంగేట్రం గురించి మరింత ఉత్సాహం నింపింది. మాజీ ఆసీస్ ఓపెనర్ అయిన వార్నర్ తెలుగు సినిమాకి గొప్ప అభిమాని. పుష్ప, అల వైకుంఠపురములో, సరిలేరు నీకెవ్వరు వంటి చిత్రాల నుండి పాటలకు అద్భుతంగా నృత్యం చేసాడు. బన్నీ ఎక్స్ ప్రెషన్స్, డ్యాన్సులను, మ్యానరిజమ్‌లను అనుకరిస్తూ టిక్‌టాక్ రీల్స్ చేసాడు. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో తెలుగు సినిమాలతో పాటు, హైదరాబాద్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తుంటాడు. జూన్ 25న అంతర్జాతీయ క్రికెట్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించిన వార్నర్ రాబిన్‌హుడ్‌లో అరంగేట్రం చేసిన తర్వాత మరిన్ని తెలుగు సినిమాలో నటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం నితిన్ – వెంకీ కుడుముల ఇద్దరినీ సామాజిక మాధ్యమాల్లో అనుసరిస్తున్నందున 'రాబిన్‌హుడ్'లో నటిస్తున్నాడని క్లారిటీ వచ్చింది. వైరల్ వీడియోల కారణంగా వార్నర్‌ను విపరీతంగా ఆరాధించిన తెలుగు అభిమానులు అతడి పెద్ద స్క్రీన్ ఆరగేట్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాబిన్ హుడ్ లో రష్మిక బదులుగా శ్రీలీల నటిస్తున్న సంగతి తెలిసిందే. నితిన్ వరుసగా తమ్ముడు, రాబిన్‌హుడ్ చిత్రాల్లో నటిస్తున్నాడు.

# శింబు కథ సూపర్ స్టార్ దగ్గరకు..



సూపర్ స్టార్ రజినీకాంత్ వరుస సినిమాలతో దూకుడు మీద ఉన్నాడు. ప్రస్తుతం రజినీ నటించిన వేటయ్యన్ రిలీజ్ కు రెడీ అయ్యింది. అక్టోబర్ 10న వేటయ్యన్ రిలీజ్ అవుతుండగా ఆ సినిమాతో పాటే కూలీ సినిమా కూడా లైన్ లో ఉంది. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కూలీ సినిమా విషయంలో అంచనాలు నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. కూలీ సినిమా పూర్తి కాకముందే సూపర్ స్టార్ మరో సినిమాను లైన్ లో పెడుతున్నట్టు తెలుస్తుంది.మలయాళంలో 2018 సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్న డైరెక్టర్ జూడ్ ఆంతోని జోసెఫ్ డైరెక్షన్ లో రజినీ సినిమా ఉంటుందని తెలుస్తుంది. కథా చర్చలు ముగియగా త్వరలోనే సినిమాకు సంబందించిన అనౌన్స్ మెంట్ రాబోతుందని తెలుస్తుంది. ఈ సినిమాను వేల్స్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ లో తెరకెక్కించబోతున్నారు. కేరళ ఫ్లడ్స్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కిన 2018 సినిమా సెన్సేషనల్ హిట్ గా నిలిచింది.ఆ సినిమా తర్వాత ఆ డైరెక్టర్ ఓ కథ రాసుకుని ముందు హీరో శింబుకి వినిపించారట. మరి ఆయన ఏమన్నాడో కానీ అదే కథను రజినీ దగ్గరకు తీసుకెళ్లి ఆయనతో సినిమా చేయడానికి సిద్ధమవుతున్నారట. వేటయ్యన్, కూలీ వరుస క్రేజీ సినిమాలతో వస్తున్న రజినీ తన ఫ్యాన్స్ కి మస్త్ జబర్దస్త్ ఎంటర్టైన్మెంట్ అందిస్తున్నాడు. వేటయ్యన్ సినిమాను కోలీవుడ్ మొత్తం కలిసి ప్రమోట్ చేస్తుంది. అందుకే పోటీగా వద్దామనుకున్న కంగువ కూడా రిలీజ్ వాయిదా వేసుకున్నారు.కూలీ సినిమా నెక్స్ట్ ఇయర్ సమ్మర్ లో వచ్చే ఛాన్స్ ఉండగా ఈలోగా కొత్త సినిమా మొదలు పెట్టి దాన్ని 2025 సెకండ్ హాఫ్ లో రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు మేకర్స్. ఈ సినిమాను కూడా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. రజిని మాస్ స్టామినా ఏంటన్నది రాబోతున్న సినిమాలతో మరోసారి ప్రూవ్ కానుంది. రజనీకాంత్ వేటయ్యన్ సినిమాలో రానా, అమితాబ్, ఫాహద్ ఫాజిల్ నటించగా.. కూలీలో నాగార్జున నటిస్తున్నారు. మరి రాబోతున్న సినిమాలో కూడా వేరే స్టార్స్ ఎవరైనా భాగం అవుతారా లేదా అన్నది చూడాలి. రజినీ స్కెచ్ ఏంటో తెలియట్లేదు కానీ ఫ్యాన్స్ కు మాత్రం మంచి జోష్ ఇచ్చేలా సినిమాలు చేస్తున్నాడు.

# కృష్ణారావు ఈసారి గట్టిగానే ప్లాన్ చేసాడా?



ఇండస్ట్రీలో వారసుల ఎంట్రీ కొత్తేం కాదు. సక్సెస్ అయిన వాళ్లు సక్సెస్ దిశగా సినిమాలు చేసుకుంటూ ముందుకెళ్తున్నారు. పెయిలైన వాళ్లలో కొందరు కొనసాగుతున్నారు. మరికొంత మంది ఇతర వ్యాపారాల్లో బిజీ అవుతున్నారు. అలా వచ్చిన వాళ్లలో నటుడు గౌతమ్ రాజు కుమారుడు కృష్ణ కూడా ఒకరు. 'కృష్ణారావు సూపర్ మార్కెట్' అనే సినిమాతో తెరంగేట్రం చేసాడు. ఆ సినిమా నటుడిగా మంచి గుర్తింపును తీసుకొచ్చింది.తొలి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. కోవీడ్ సమయంలో సినిమా ఓటీటీలో రిలీజ్ అవ్వడంతో సాధారణ జనానికి రీచ్ అవ్వలేదు. ఆ తర్వాత మళ్లీ కొత్త సినిమా చేయడానికి ఐదేళ్లు పట్టింది. ప్రస్తుతం కిలాడీ కుర్రాళ్లు అనే ఓ సినిమా చేస్తున్నాడు. ఔట్ పుట్ పై దీమా గా ఉన్నాడు. ఇప్పటికే షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయ్యాయి. ఈసారి నేరుగా థియేటర్లలో ఆడియన్స్ ని పలకరించనున్నాడు.అయితే ఈ సినిమా రిలీజ్ కి ముందే నాలుగైనదు సినిమాలు లైన్ లో పెట్టినట్లు సమాచారం. తొలిసారి దొర్లిన తప్పిదాల్ని మళ్లీ దొర్లకుండా ముందే జాగ్రత్త పడుతున్నాడు. తొలి సినిమా చేసిన సమయంలో కరోనా కారణంగా సినిమాలు చేయలేదు. అలాగే కొత్త సినిమాలు కూడా కమిట్ అవ్వలేదు. దీంతో సమయమంతా వృద్ధాగా పోయింది. కానీ ఈసారి మాత్రం ప్రీ ప్లాన్డ్ గానే బరిలోకి దిగుతున్నాడు.హీరో పీచర్స్ అన్నీ కృష్ణలో ఉన్నాయి. సరైన కథలు పడితే మంచి పేరు తెచ్చుకోగల సమర్థుడే. తండ్రి కమెడియన్ అయినా కొడుకును మాత్రం హీరోను చేస్తున్నాడు. బ్యాకెండ్ లో గౌతం రాజు ఎపెర్ట్ ఎంతో ఉంది. తనయుడి ఎదుగుదల కోసం తాను చేయాల్సిందల్లా చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com